నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | సెప్టెంబర్ 14, 2024 | www.navatelangana.com

వైద్యాధికారులు గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధ చూపండి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్



గర్భిణీ స్త్రీలకు అందించే చికిత్సలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి వైద్యాధికారులకు సూచించారు. అలాగే డెంగ్యూ ఇతర జ్వరాల కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. శుక్రవారం ఆమె మహబూబ్ నగర్ పట్టణంలోని మోతినగర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి,డెంగ్యూ కేసుల వివరాలు, గర్భిణీ స్త్రీల నమోదు,ఈ వారంలో ప్రసవానికి సిద్ధంగా ఉన్న వారి వివరాలు,వారికి అందిస్తున్న చికిత్స వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంకను అడిగి తెలుసుకున్నారు.కాగా మోతి నగర్ పి హెచ్ సిలో 15 డెంగ్యూ కేసులు నమోదు కాగా, శుక్రవారం మరో రెండు వచ్చాయని వైద్యాధికారిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వారందరికీ సక్రమంగా చికిత్స నిర్వహించాలన్నారు. ఈ వారంలో ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీల వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.గర్భిణీ స్త్రీలకు అందించే చికిత్స పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.ఓపి వివరాలను పరిశీలిస్తూ శుక్రవారం ఆస్పత్రికి వచ్చిన అవుట్ పేషంట్ల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. 123 మంది శుక్రవారం మోతీనగర్ పీహెచ్ సి కి వచ్చారని డాక్టర్ కలెక్టర్ కు తెలిపారు .

పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలి : సీఐటీయూ

నవతెలంగాణ -మహమ్మదాబాద్



మహమ్మదాబాద్ గ్రామ పంచాయతీ సిబ్బందికి పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి,తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్‌గౌడ్ అన్నారు. మహమ్మదాబాద్ గ్రామపంచాయతీకి సిబ్బందికి 12 నెలల నుంచి జీతాలు రాకపోవడంతో శుక్రవారం మండల కేంద్రంలోని సమ్మె శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామ పంచాయతీ కార్యదర్శి...నిర్లక్ష్యం వల్లనే గ్రామపంచాయతీ సిబ్బందికి సంవత్సరం నుంచి జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.గతంలో గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు రావడం లేదన్నారు. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోవడంతో సమ్మెలో కూర్చు న్నారని అన్నారు.12 నెలల నుంచి జీతాలు రాకపోవడంతో సిబ్బంది కుటుంబ పోషణ ఎలా జరుగుతుందని అన్నారు.అప్పులు చేసి కుటుంబాలు పోషించుకోవాల్సి వస్తుందన్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే అకౌంట్లో జమ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వేణు గౌడ్,గుళ్ళ శ్రీనివాసులు, గ్రామపంచాయతీ సిబ్బంది మండల అధ్యక్ష,కార్యదర్శులు శివరాములు,రఘు, చంద్రమ్మ, కిష్టయ్య, రాములు,వెంకటయ్య,సత్యమ్మ, రాములు,సంజమ్మ, నాగమణి, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

నవతెలంగాణ -మహబూబ్‌నగర్



మహిళా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మహబూబ్‌నగర్ అర్బన్ మండలానికి చెందిన 57 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ లబ్ధిదారులకు 1,00116 రూపాయల ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేవలం మహబూబ్ నగర్ అర్బన్ కు చెందిన 1008 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, తహసీల్దార్ ఘన్సీరాం, బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, నయాబ్ తహసీల్దార్ దేవేందర్, కౌన్సిలర్లు మోసిన్, మోయిన్‌అలి,రాషెద్ ఖాన్,తిరుమల వెంకటేష్, చిన్న, మునీర్, ఉమర్, ప్రశాంత్ , అంజద్, ముస్తాఖ్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, ఫయాజ్, ఆజ్మత్ అలి, బండి మల్లేష్ , తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

- ఎంపీ డీకే అరుణ మాటలను ఖండిస్తున్నాం
- టీజీఎంఎఫ్ సీ మాజీ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్

నవతెలంగాణ -మహబూబ్ నగర్

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పలు మజీదుల ఎదుట శుక్రవారం జుమా నమాజ్ అనంతరం వక్ఫ్ సవరణ బిల్లు వల్ల జరిగే నష్టాన్ని ఇంతియాజ్ ముస్లింలకు వివరించారు.ఈ బిల్లు కు వ్యతిరేకంగా కేంద్రానికి పంపే క్యూఆర్ బార్ కోడ్ గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. ముస్లింలకు ఎంతో ప్రాముఖ్యమైన వక్ఫ్ చట్టంలో సవరణ తీసుకురావడానికి ప్రయత్నిస్తుండడం సరికాదన్నారు. కేవలం తమ స్వార్థ రాజకీయాల కోసం ఈ బిల్లును తీసుకొస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లు జేపీసీలో సభ్యురాలిగా ఉన్న ఎంపీ డీకే అరుణ మాటలను ఖండిస్తున్నట్లు తెలిపారు. వక్ఫ్ చట్టం వల్ల ముస్లింలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని చెప్పడం సరికాదన్నారు. ఇన్నాళ్లు మైనార్టీల మద్దతుతో రాజకీయంగా ఎదగిన డీకే అరుణ ఇప్పుడు బీజేపీలో చేరి ఎంపీ అయిన తర్వాత ముస్లింల పట్ల వ్యతిరేకంగా వ్యవహరిస్తుండడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్యక్రమంలో ముస్లిం సంఘం అధ్యక్షుడు ఎం.ఎ.అలీం , బీఆర్ఎస్ నాయకులు షకిల్ ఖాన్ , ఇమ్రాన్, అజహర్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఉపాధ్యాయుడు రవీందర్ రెడ్డి

నవతెలంగాణ- రాజాపూర్



ఉత్తమ ఉపాధ్యాయుడు మహ బూబ్ నగర్ జిల్లా రాజపూర్ మండల పరిధిలోని నర్సంపల్లి తండాలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న రవీందర్ రెడ్డి. అటు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలోను ఇటు విద్యార్థులకు ఆర్థికంగా, ఆరోగ్యంగా ఉండడానికి తనవంతు సహాయం చేస్తూ ముందుకు కొనసాగుతున్నారు. పాఠశాలలో ఒక చక్కటి వాతావరణన్ని కల్పిస్తూ అక్కడ విద్యార్థులు అందరికి విద్యను బోధి స్తున్నారు. ఈ సందర్భంగా రాజపూర్ మండల స్కూల్ కంప్లెక్స్ ప్రధానో పాధ్యాయుడు శ్రీనివాస్‌రావు ప్రోత్సాహంతో నర్సంపల్లి తండా పాఠశాల 5వతరగతి విద్యార్థిని పూజ జూబ్లీహిల్స్ లోని అపోలో ఆస్పత్రికి స్వయంగా రవీందర్ రెడ్డి తనకారులోనే తీసుకువెళ్లి వైద్యులతో మాట్లాడి పూజకు వైద్య పరీక్షల నిర్వహించారు. అనంతరం పాపకు గుండెల్లో రంధ్రం ఉందని వైద్యులు తల్లిదండ్రులతో ఉపాధ్యాయుడు రవీందర్ రెడ్డి తెలపడంతో హుటాహుటిన ఉపాధ్యాయుడు రవీందర్ రెడ్డికి వెంటనే స్పందించి అక్కడ వైద్యులతో రవీందర్ రెడ్డి మాట్లాడి పూజకు కావాల్సిన వైద్య పరీక్షలు నిర్వహించి గుండె ఆపరేషన్ చేయించారు.పాపకు ఆపరేషన్ సక్సెస్ కావడంతో అటు తల్లిదండ్రులు ఇటు ఉపాధ్యాయుడు రవీందర్ రెడ్డి వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రతి నెల కౌన్సిల్ సమావేశం

- చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్

నవతెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఈ మహబూబ్‌నగర్ పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం. కౌన్సిల్ హాల్ లో చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సభ్యులు అనేక అంశాలపై ప్రశ్నలు సమాధానాలు చర్చించడంలో వాదోపవాదాలు విన్న తర్వాత చైర్మన్ అన్నిటికీ సమాధానం చెప్పారు. ఈ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని సభ్యులకు హామీ ఇచ్చారు.ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసు కునేందుకు ప్రతినెల క్రమం తప్పకుండా కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. మన ప్రజా ప్రభుత్వంలో" స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పట్టణ అభివృద్ధికి ఈ ప్రభుత్వ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నందుకు కౌన్సిల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చైర్మన్ అన్ని బాడీ సమానంగా దృష్టి పెట్టడం పట్ల కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో వైస్‌చైర్మెన్ షబ్బీర్‌అహ్మద్, కమిషనర్‌మహేశ్వర్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

లక్ష్మీ దేవమ్మకు శ్రద్ధాంజలి

- మాజీ రాజ్యసభ సభ్యులు పి మధు
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంబలి కేంద్రాలు నడిపించిన ఘనత
- భూపోరాటాలు నడిపి పేదలకు పంపిణీ చేశారు

నవ తెలంగాణ-మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కమ్యూనిస్టు ఉద్యమంలో మహబూబ్‌నగర్ పార్టీ పునర్నిర్మాణంలో లక్ష్మీదేవమ్మ సహకారం గొప్పదని మాజీ రాజ్యసభ సభ్యులు పి మధు అన్నారు. పార్టీ క్లిష్ట సమయంలో పార్టీకి తోడుగా నిలబడిందన్నారు. 1982-1985 ప్రాంతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కరువు విలయ తండవం చేసే సమయం. గ్రామీణ ప్రాంతాలలో ఆకలికి అల మటించే పరిస్థితులున్నాయి. ఈ సమయంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంబలి కేంద్రాలు నడిపిందన్నారు.వందలాది ఎకరాల భూములు భూస్వాముల చేతుల్లో నుంచి పేదలకు పంచడానికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు..ఆ సమయంలో లక్ష్మీదేవమ్మ. సహకారం మరువలేనిదని కొనియాడారు. ఆమె కుటుంబం పిల్లలు పార్టీకి చేదోడు వాదోడుగా ఉన్నారని తెలిపారు. లక్ష్మీదేవమ్మ సిద్ధాంత నిబ్బద్ధతకు నిదర్శనం. ఆమెకు మనస్ఫూర్తిగా శ్రద్ధాంజలి సంతాపం తెలిపారు.

లక్ష్మీదేవమ్మకు జోహార్లు

లక్ష్మీ దేవమ్మ మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

ప్రజా ఉద్యమాల నుంచి విడదీయరాని బంధం.లక్ష్మీ దేవమ్మ మరణం వామపక్ష పార్టీలకే కాదు మహిళా సంఘాలకు తీరని లోటు.ఆమె భర్త ఎన్‌బి శ్రీహరి సైతం లేబర్ యూనియన్‌లో కీలక పాత్ర పోషిస్తూ వారి సమస్యల కోసం పనిచేశారు.ఉమ్మడి జిల్లా సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా ఉండి పార్టీ బలోపేతం కోసం కృషి చేశారు. చైనా ఏజెంట్లు అనే పేరుతో జైలు పాలు చేశారు. జైలునుంచి తిరిగి వచ్చిన తర్వాత ఆయన లేబర్ యూనియన్ పెట్టారు.వలస కార్మికులకు రక్షణగా నిలబడ్డారు.మహబూబ్‌నగర్ లేబర్ యూనియన్ స్థాపించి వారి సమస్యల కోసం నిరంతరం పనిచేశారు.

కిల్లె గోపాల్ ,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మహబూబ్‌నగర్ జిల్లా

ఆమెకు విప్లవ జోహార్లు

ఎన్ఎస్ లక్ష్మీదేవమ్మ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు, మహిళా సంఘం ఉమ్మడి జిల్లా పూర్వపు అధ్యక్షురాలు కార్యదర్శిగా పనిచేశారు.శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాదులో మరణించారు. సీపీఐ(ఎం) నాగర్ కర్నూలు జిల్లా కమిటీ లక్ష్మీ దేవమ్మ మృతికి సంతాపాన్ని తెలిపి,ఆమెకు విప్లవ జోహార్లు.

వర్ధం పర్వతాలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్

- మహిళా మణి లక్ష్మీ దేవమ్మ
- మహిళా ఉద్యమాలకు కేరాఫ్ లక్ష్మీ దేవమ్మ
- ఆమె మరణం మహిళా లోకానికి తీరని లోటు
- సీపీఐ(ఎం) నాయకులు ప్రజా సంఘాల నాయకులు



విశ్రాంత యోధ లక్ష్మీ దేవమ్మ : కందికొండ గీత మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు

మహిళా సమస్యల పరిష్కారంలో నిరంతరం పనిచేసిన లక్ష్మీదేవమ్మ మరణం మహిళా ఉద్యమానికి తీరని లోటు.మహిళా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిన లక్ష్మీ దేవమ్మ.అనేక సమస్యలకు పరిష్కారం చూపారు. మహిళలు మనోధైర్యంగా ఉండి ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఉద్యమాలు చేశారు.మహిళా లోకానికి మరో మలుపుగా నిలిచింది.

ప్రజా సమస్యల పట్ల స్పందించే తత్వం ఆమెది. మహిళా ఉద్యమాలకు కేరాఫ్ లక్ష్మీ దేవమ్మ. మహిళలకు ఎక్కడ అన్యాయానికి గురిఅవుతారో అక్కడ లక్ష్మీదేవమ్మ ప్రత్యక్షమవుతారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి లో పుట్టి అంచలంచలుగా ఎదిగి మహిళా సంఘంలో రాష్ట్ర స్థాయికి ఎదిగారు. లక్ష్మీ దేవమ్మ భర్త ఎన్.బి శ్రీహరి. సీపీఐ(ఎం)ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శిగా పని చేశారు.అప్పటి ప్రభుత్వాలు చైనా ఏజెంట్లు ముద్ర వేసి శ్రీహరితోపాటు లింగోజిరావు, బాలకిష్టయ్య ,సంపత్ రావు, కే .కిష్టయ్య లను అరెస్టు చేసింది. నిరంతరం మహిళలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం తపించే లక్ష్మీ దేవమ్మ శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాదులో మరణించారు. ఆమె మరణం సీపీఐ(ఎం)కు తీరని లోటు. ఆమెకు ఇద్దరు కొడుకులు ఉదయ్, అర్జున్, కూతుళ్లు అరుణ, సునిత ఉన్నారు. వీరంతా ఇప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) అనుబంధ సంఘాల్లో పనిచేస్తున్నారు. లక్ష్మీదేవమ్మ మొదటి నుంచి సీపీఐ(ఎం)లో మహిళా సమస్యల కోసం పనిచేశారు.మోటూరు హనుమంతరావు సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయంలో లక్ష్మీ దేవమ్మ సహకరించేవారు. హైదరాబాదులో ఉంటూనే ఆమె మహబూబ్‌నగర్ మహిళా ఉద్యమానికి ఎంతో కృషి చేశారు. మహిళా ఉద్యమాలకే కాదు సీపీఐ(ఎం) దాని ప్రజా సంఘాలకు తీరని లోటని పలువురు తెలిపారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

లక్ష్మీ దేవమ్మ జోహార్లు

లక్ష్మీ దేవమ్మ మరణించడం చాలా బాధాకరం. వారికి విప్లవ జోహార్లు.వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నాం.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు.వారు చేసిన ఉద్యమాలు, కార్యకర్తలు,నాయకుల పై వారు చూపించే ప్రేమ అభిమానం మరువలేనిది.

ఎండి. జబ్బార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వనపర్తి

ఏచూరికి ఘన నివాళ్లు



- విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క 'సీతారాంఏచూరి '
- ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు
- ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ. రాములు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలకు సీతారాం ఏచూరి ఒక వేగుచుక్కల నిలబడ్డారని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.రాములు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు.ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వాగ్దేవి జూనియర్ కళాశాలలో మాజీ ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ రాములు మాట్లాడుతూ ఉద్యమాల గడ్డ జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా 3 సార్లు గెలిచి అప్పటి వైస్ ఛాన్సలర్ ఇందిరాగాంధీని తన పదవికి రాజీనామా చేయించిన నాయకుడు సీతారాం ఏచూరి అనీ కొనియాడారు. ఏచూరి మరణం విద్యార్థిలోకానికి, ఈ దేశానికి తీరని లోటుగా అభివర్ణించారు.ఆయన పోరాటపటిమ మనం అందరూ ఆదర్శంగా తీసుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు. జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఎకనామిక్స్‌లో గోల్డ్ మెడల్ సంపాదించి అమర్త్యసేన్ శిష్యుడిగా ఎదిగి ఈ దేశానికి వన్నె తెచ్చిన గొప్ప నాయ కుడ న్నారు. ఏచూరి నీఆదర్శంగా తీసుకుని విద్యా ర్థులు పోరాటంలో మరింత ముందుకు సాగా లన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్, నాయకులు నందు, డీవైఎఫ్ఐ జిల్లా నాయ కుడు భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ :సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గుండుమల్ల నర్సిములు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో రైతు సంఘం సహాయ కార్యదర్శి బాల్‌రెడ్డి,బి రాజు, అంజిలయ్య, తిరుపతయ్య,శ్రీనివాసులు,రాజు, నిరంజన్, అంజిలయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : తెలుగు రాష్ట్రాల నుండి ఢిల్లీలో దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన భారతదేశ ప్రముఖ మేధావి మాజీ రాజ్యసభ సభ్యుడు సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దేశ ప్రజలందరికీ తీరని లోటని అ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్, రాజ్ కుమార్ అన్నారు శుక్రవారం దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ శాఖ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఆటో ఖాదర్, బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ ఉద్యమ నాయకులు గడ్డమీది గోపాల్, హాజీభాయ్, రాఘవేందర్‌గౌడ్, బాల్‌చందర్, కొత్తగొల్ల రామాంజనేయులు, పుల్లయ్య చారీ, కృష్ణచారి, ఉదయం మేస్త్రి,అనసూయ, లక్ష్మమ్మ యాదయ్య పాల్గొన్నారు.





జడ్చర్ల: సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్‌కి తీరని లోటని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి.జగన్ అన్నారు. జడ్చర్ల మండల కేంద్రంలో గల తెలంగాణ చౌరస్తా డాక్టర్ అంబేద్కర్ ప్రాంగణం దగ్గర సీతారాం ఏచూరి చిత్రపటానికి ఆయన పూల మాలవేసి నివాళులర్పించారు.అనంతరం పార్టీ వివిధ ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయ కులు టి సత్తయ్య, జి లక్ష్మీదేవి, ఎండి మున్నా, నాయకులు పరశురాం, నాగరాజు, కార్మిక సంఘాల నాయకుడు చాంద్ ఖాన్, రచయిత యాదగిరి (ఉదయమిత్ర) నాయకులు బాల నరసింహ పాల్గొన్నారు.

మీ కోసం నిలబడతా.. ప్రభుత్వంతోనైనా కలబడతా..

- ఉదండాపూర్ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పెంచాల్సిందే
- పరిహారం పెంచడానికి డబ్బు లేదంటే ఒప్పుకోను
- నిర్వాసితులతో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

నవతెలంగాణ- జడ్చర్ల

తాను ఎప్పుడూ ప్రజలకు కోసమె నిలబడతా.. ప్రభుత్వంతోనైనా కలబడతానని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు.శుక్రవారం పాలమూరు ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు ఇచ్చే పరిహారం పెంచకపోతే ఒప్పుకొనే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రాజెక్టులు కట్టే కాంట్రాక్టర్లకు నష్టమొస్తుందంటే వందల కోట్ల రుపాయలను పెంచే ప్రభుత్వం రైతులకు ఇచ్చే పరిహారాన్ని మాత్రం ఎందుకు పెంచదని ప్రశ్నించారు.జడ్చర్ల మండలంలోని దేవునిగుట్ట తాండా సమీపంలో ఉదండాపూర్ భూనిర్వాసిత రైతులు, గ్రామస్తులతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, ఉదండాపూర్ భూనిర్వాసితుల సమస్య, వారికి పునరావాస సహాయం పెంచాలనే విషయంగా తాను ఎమ్మెల్యే కాకముందు నుంచి పోరాడుతున్నానని తెలిపారు.ఎమ్మెల్యే అయ్యాక అసెంబ్లీలో కూడా మొదట ఈ సమస్య గురించే మాట్లాడానని గుర్తు చేశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద 2016 లో ఎకరానికి రూ.6.50 లక్షల రుపాయల పరిహారాన్ని ప్రకటించారని, ఇప్పుడు కూడా అదే మొత్తాన్ని రైతులకు పరిహారంగా ఇస్తామనడం ఎంత వరకూ సబబుమని ఆయన ప్రశ్నించారు. అప్పుడు ఈ ప్రాంతంలో భూముల ధరలు ఎలా ఉన్నాయి. ఇప్పుడు ఎలా ఉన్నాయని చెప్పాలన్నారు. ఉదండాపూర్ ప్రాజెక్టు పాలమూరు ప్రాజెక్టుకు గుండె వంటిదని, ఇది పూర్తయి కుడి, ఎడమ కాల్వలకు నీళ్లు అందిస్తేనే 8 లక్షల ఎకరాలకు నీళ్లు అందుతాయన్నారు. అంతటి ప్రాధాన్యత కలిగిన ఉదండాపూర్ భూ నిర్వాసితుల పునరావాసం గురించి ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు.పాలమూరు ప్రాజెక్టులో అందరికంటే ఎక్కువగా నష్టపోయింది ఉదండాపూర్, వల్లూరు గ్రామస్తులేనను చెప్పారు. ఇప్పటికే ఈ విషయం గురించి నీటిపారుదల శాఖ మంత్రి, ముఖ్యమంత్రుల దృష్టికి కూడా తీసుకువెళ్లానని భూ నిర్వాసితులు ఇచ్చే పరిహారాన్ని పెంచే విషయం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉందని గుర్తు చేశారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మేడిగడ్డ ప్రాజెక్టు సామర్థ్యాన్ని ఒక టీఎంసీ పెంచి, ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.30 వేల కోట్లు పెంచుకుందని, ఆ సమయంలోనే ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యను పట్టించుకొని ఉంటే ఈ సమస్య ఎప్పుడో పరిష్కారమైయ్యేదని అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో స్పెషల్ కలెక్టర్ ముకుందరెడ్డి, అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు , ఇరిగేషన్ ఎస్ఇ శ్రీనివాస్, జడ్చర్ల తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి అధికారులు ఉన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్నగర్ అర్బన్ మండలం యూపీఎస్ దివిటిపల్లి పాఠశాల విద్యార్థులకు కీర్తిశేషులు, ప్రముఖ దళిత నాయకుడు ఆనం దరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు ప్రముఖ న్యాయవాది, విద్యాభిమాని,ఎస్ వినోద్ కుమార్,విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు, రబ్బర్, పెన్సిల్, షాప్నర్, సామాగ్రిని అర్బన్ మండలంలోని యూపీఎస్ దివిటిపల్లి పాఠ శాలలో విద్యార్థులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యా యులు గోబ్రియ నాయక్ పాఠశాల ఉపాధ్యాయులు, శాంతా టీచర్, వెంక టేశ్వర గౌడ్, రమాదేవి, లుడియా,ఏంకురుమయ్య,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

లబ్ధిదారులకు చెక్కులందజేత

జడ్చర్ల : కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థికసాయంగా అందిస్తున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 106 చెక్కులను శుక్రవారం జడ్చర్ల కేంద్రంలో అంబేద్కర్ కళాభవన్‌లో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం నిరుపేదలకు వరమని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఎక్కడ కూడా అవినీతి జరగకుండా చూస్తున్నానని హామీనిచ్చారు.ఒకవేళ ఎవరైనా నాయకులు కమిషన్ అడిగితే ఎమ్మెల్యేకి స్వయంగా సమాచారం అందించాలని కోరారు. తొందర్లోనే జడ్చర్ల నియోజకవర్గంలో 3500 డబల్ బెడ్ రూమ్ ఇళ్లను శాంక్షన్ చేసి వాటిని నిజమైన లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అన్నారు.

చెరువులు కుంటలు ఆక్రమణ పై ఎమ్మెల్యేని కలిసిన ప్రజాసంఘాల నాయకులు

జడ్చర్ల : చెరువులు కుంటలు ఆక్రమణ పై ఎమ్మెల్యేని ప్రజాసంఘాల నాయకులు కలిశారు. చెరువులు కుంటలు ఆక్రమన విషయంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డిని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కలిసిన ప్రజాసంఘాల నాయకులు జడ్చర్లలో జలవనరుల సంరక్షణకై ఏర్పడ్డ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జడ్చర్ల ఎమ్మెల్యేని కలిశారు. ఆయన ఈ విషయంలో చాలా సానుకూలంగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే బాలానగర్ నుంచి జడ్చర్ల వరకు గల చెరువులు కుంటలు సంరక్షణ కోసం కలెక్టర్‌కి విన్నవించారని గుర్తుచేశారు. చెరువుకుంటలను వదిలే ప్రసక్తి లేదన్నారు. నల్లకుంట, ఇతర చెరువు కుంటల విషయంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు.కార్యక్రమంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ తెలుగు సత్తయ్య సలహాదారు ఎన్ యాదగిరి పాల్గొన్నారు.

28న జాతీయ లోక్ అదాలత్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 28 న జిల్లాలోని అన్ని కోర్టులలో " జాతీయ లోక్ అదాలత్" ను నిర్వహించనున్నట్లు జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి. పాపిరెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కోర్టులోని తన ఛాంబర్‌లో విలేకరులతో మాట్లాడుతూ రాజీ పడదగిన అన్ని కేసులను 28న నిర్వహించే జాతీయ లోక్‌అదాలతో పరిష్కరించుకోవచ్చని తెలిపారు.కేసుల పరిష్కారం కోసం 6 ప్రత్యేక బెంచిలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈనెల 2 నుంచి ముందస్తుగా కేసులను పరిష్కరిస్తున్నామన్నారు.ఇప్పటివరకు సుమారు 1500 కేసులు పరిష్కరించినట్లు ఆయన వెల్లడించారు.ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్,జిల్లా న్యాయ సేవాధికారసంస్థఇంచార్జ్ సెక్రటరీ ఇందిరా పాల్గొన్నారు.

మండల స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ- మహమ్మదాబాద్

స్కూల్ గేమ్స్ సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రాజు నాయక్ అండర్ 14,అండర్ 17 వాలీబాల్ పోటీలు ప్రారంభించారు.ఈపోటీలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.అండర్-17 (బాలుర) మహమ్మదాబాద్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతి సాధించారు.రెండవ బహుమతి నంచర్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు సాధించారు.అండర్-17 (బాలికలు) మొదటి బహుమతి జెడ్పిహెచ్ఎస్ జూలపల్లి విద్యార్థులు సాధించారు.రెండవ బహుమతి కేజీబీవీ మహమ్మదాబాద్ విద్యార్థులు సాధించారు.అండర్-14 (బాలుర) మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ బాలుర మహమ్మదాబాద్ విద్యార్థులు సాధించారు.రెండవ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ జూలపల్లి పాఠశాల విద్యార్థులు సాధించారు. అండర్-14 (బాలికలు) మొదటి బహుమతి జడ్పిహెచ్ఎస్ జూలపల్లి పాఠశాల విద్యార్థులు సాధించారు.రెండవ బహుమతి కేజీబీవీ మహమ్మదాబాద్ విద్యార్థులు సాధించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో డాక్టర్,ఈ రాములు,కమతం రాజేందర్ రెడ్డి, రాజేశ్వర్,ఉపాధ్యాయులు ముంతాజ్, అనంతయ్య, ఉపాధ్యాయుడు ఇన్చార్జ్ హెచ్ఎం పాండురంగారెడ్డి,ఫిజికల్ డైరెక్టర్స్ శ్రీనివాస్‌రెడ్డి,అబ్దుల్లా,సుజాత,పాఠశాల ఉపాధ్యాయులు ప్రభునాయక్, వెంకటయ్య,గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు వివిధ పాఠశాలల పిఈటిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆస్పత్రి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్ జీతాలు చెల్లించాలి:ఏఐటీయూసి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్ జీతాలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్‌కి ఎలక్ట్రీషన్, ప్లంబర్,ల్యాబ్ టెక్నీషియన్, ఆక్సిజన్,టైలరింగ్, దోబి,డ్రైవర్స్, అటెండర్స్, ఆపరేటర్స్ తదితర విభాగాల సిబ్బంది వినతిపత్రం అందించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు మర్యాదపూర్వకంగా శాలువతో సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్‌ని సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి.సురేష్,బ్రాంచ్ గౌరవ అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, బ్రాంచ్ అధ్యక్షులు గోపాల్,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు గోపాల్ నాయక్, గౌరవాధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, కోశాధికారి బుచ్చట, ఉపాధ్యక్షులు పాండు, సహాయ కార్యదర్శి ఆంజనేయులు నాయకులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల అరెస్ట్

బాలానగర్ : హరీశ్ రావు అరెస్టు ను నిరసిస్తూ...ఆయనకు మద్దతుగా నిరసన తెలపడానికి గురువారం హైదరాబాద్ బయలుదేరుతున్న బాలానగర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను బాలానగర్ పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని మండల అధ్యక్షులు పి శ్రీనివాస్ రావు అన్నారు. అరెస్టు అయిన వైస్ ఎంపీపీ వెంకటా చారి, గుడిసెల యాదయ్య, చెన్నారెడ్డి , ఇప్పలపల్లి గణేష్ గౌడ్ ,చిల్కమరి నర్సింలు.లింగు నాయక్ సొంత పూచికపై విడుదల చేశారు.

టాప్రా నేడు సమావేశం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) నిర్వహిస్తున్న పెన్షనర్స్ జనరల్ బాడీ సమావేశం శనివారం ఉదయం 10 గంటలకు మెట్టుగడ్డలోని డైట్ కాలేజీ (ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం) మీటింగ్ హాలులో నిర్వహిస్తున్నట్లు ట్రస్మా జిల్లా నాయకులు కే రామదాసు ఎన్ కిష్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి టాప్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి కృష్ణమూర్తి,ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి హాజరవుతున్నట్లు వారు వెల్లడించారు.కావున మన పెన్షన్ సభ్యులు అధిక సంఖ్యలో సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ - పెబ్బేరు



శ్రీరంగాపురం మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇంటి దగ్గరికి చెక్కులు తీసుకువచ్చి అందివ్వడం జరిగిందన్నారు. ప్రజల వద్దకే పాలన అంటే ప్రజా పాలనలోనే సాధ్యమని, చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారని రాజశేఖర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

17న ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ - వనపర్తి



సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఆగస్టు 15న ఏవిధంగా పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తామో అదే స్థాయిలో ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలని సూచించారు.సెప్టెంబర్ 17న ఉదయం 10 గంటలకు షెడ్యూల్డు కులాలు సహకార అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ ప్రీతమ్ ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేస్తారన్నారు. వేడుకలు సజావుగా నిర్వహించేందుకు జిల్లా అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ఆర్డీఓ పద్మావతినీ ఈ వేడుకలకు నోడల్ అధికారిగా నియమించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు, ఆర్డీఓ పద్మావతి, జిల్లా అధికారులు వెబ్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ పై దృష్టి ఉండాలి

వనపర్తి : జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల, కేజీవీబీ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల అధికారులు, ఆర్‌సిఒ,లు, డీఈఓ లు, వైద్య శాఖ అధికారులు, ఆర్.బి.ఎస్. కె, ప్రిన్సిపాల్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.వర్షాలు తగ్గాయని, సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున వచ్చే రెండు నెలల వరకు ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాల పరిసర ప్రాంతాలలో నిలువ నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఈ.ఓ గోవిందరాజులు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జయచంద్ర మోహన్, ఆర్డీఓ పద్మావతి, ఎస్సి సంక్షేమ శాఖ అధికారి సుషిత, ఆర్.సి.ఒలు, డి.సి.ఒలు, వసతిగృహాల ప్రిన్సిపాల్ , తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటితో పశువులకు, నష్టం గ్రామస్తుల ఆవేదన

వీపనగండ్ల: మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలోని కొత్త చెరువులోకి కలుషిత నీరు రావడం పట్ల పశువులు, పంటలకు వాటిల్లుతుందని గ్రామానికి చెందిన గ్రామస్తులు కల్మూరి మహేష్, విజయ్ కుమార్, నరేష్ గోపాలకృష్ణ, రవి, రాజు ,ఆంజనేయులు గణేష్ ,కృష్ణయ్య, ఆందోళన వ్యక్తం చేస్తుంటారు. నా అగరాల సమీపంలో ఉన్న అజీజ్ ఆగ్రో ఇండస్ట్రీ బాయిలర్ మిల్ ద్వారా వచ్చే కలుషిత నీరు కాల్వల నుంచి వచ్చి చెరువులోకి చేరి కలుషితమవుతున్నాయని గ్రామస్తులు అన్నారు.రైస్ మిల్ యజమాని వహీద్ మాట్లాడుతూ మిల్లు పరిసరాల్లో వేస్ట్ వాటర్ కోసం బావి తొవ్వడం జరిగిందని వర్షాల వల్ల నీరు పొంగి పొర్లి కాల్వ ద్వారా చెరువులు కి వెళ్లడం జరిగిందన్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

పెబ్బేరు:విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ కోరారు. శుక్రవారం వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్ లో శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎన్నికైన పలుస శంకర్ గౌడ్‌ను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన అరుంధతి, దుర్గా ప్రసాద్‌ను సన్మానించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, రవీందర్ నాయుడు, దయాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వెంకట్ రాములు, గంధం రాజశేఖర్, యుగంధర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సత్యం బీరం రాజశేఖర్ రెడ్డి, రాజా గౌడ్, షకీల్, వినయ్, శివ సాయి, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్

ఆత్మకూర్ :పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని మున్సిపల్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఐదో వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో వార్డులోని కాలువలను శుభ్రం చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లారు.సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ కోరారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి,కమిషనర్ నాగరాజు, మున్సిపల్ ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఆర్ పి లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,మున్సిపల్ కార్మికులు ,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

డెంగీ వ్యాధితో యువకుడు మృతి

ఆత్మకూర్: ఆత్మకూరు పట్టణంలో జాతర మైదాన ప్రాంతంలో నివాసం ఉంటున్న రేవల్లె వెంకటేష్ (26) డెంగీ మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకటేష్ గత నాలుగు రోజులుగా డెంగీ జ్వరం బారిన పడినట్లు సరైన వైద్యం చికిత్స అందగా గురువారం రాత్రి తీవ్ర అస్వస్థకు గురయ్యాయి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత., అమరచింత మండల పరిధిలోని నందిమల్ల గ్రామానికి చెందిన కావలి అంజన్న (45) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగినది. ఇట్టి సంఘటనకు సంబంధించి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర వారి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నందిమల్ల గ్రామంలో గురువారం రాత్రి అందజా 8:40 నిమిషాల ప్రాంతంలో అంజన్న తన ఇంట్లో ఫ్యానుకు చిరుత ఉరి వేసుకున్నట్లు పేర్కొన్నారు .ఇతని భార్య పద్మా ,పిల్లలు గ్రామంలో వినాయక నిమజ్జనం ఊరేగింపు చూడడానికి వెళ్లడం జరిగిందని, అనంతరం ఇంటికి వచ్చేసరికి ఇల్లు మూసుకొని గడియ పెట్టుకొని ఉండడంతో లోపల ఉన్న అంజన్న ను గట్టిగా పిలిచిన పలకపోడంతో కిటికీలోంచి చూడగా చీరతో వేసుకున్నట్లు గుర్తించి భార్య పద్మా గట్టిగా అరువగా చుట్టుపక్కల వారు వచ్చి తిప్పన్న, రాజు, అనువారు తలుపులు తీసి చూడగా అప్పటికే ఉరిపై వేలాడుతున్న అంజయ్య ను క్రిందకు దింపి ఆటోలో ఆత్మకురు ఆసుపత్రికి తరలించగా ,పరిశీలించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. మృతుడి భార్య పద్మ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నట్లు వారు తెలిపారు.

జన విజ్ఞాన వేదిక మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు మండల జన విజ్ఞాన వేదిక నూతన కమిటీ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ పెరమల్ల భాస్కర్, ఉపాధ్యక్షులుగా మరాటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గురు రాజారెడ్డి, సహాయ కార్యదర్శిగా ఎండి పెద్ద కాజా, చెకుముకి కన్వీనర్గా ఆంజనేయులు యాదవ్, విద్యా విభాగం కార్యదర్శిగా చెన్నకేశవులు, సంస్కృతిక విభాగ కార్యదర్శి పరమేష్ నాయి, సైన్స్ విభాగ కార్యదర్శి కార్యదర్శిగా బీంసాగర్, గౌరవ సలహాదారులుగా కావలి వీరస్వామి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ పెబ్బేరు

శ్రీరంగపూర్ మండలం కంభాలపురం గ్రామంలో చుక్క నరసింహ శుక్రవారం మృతి చెందారు. విషయాన్ని జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ సింగణమోని మనోహర్ వనపర్తి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘంకి సమాచారం ఇవ్వగా జిల్లా చీఫ్ ప్రమోటర్ పుట్ట బాలరాజుతో కలిసి జిల్లా ప్రమోటర్స్ పదివేలు ఆర్థిక సహాయం అందించారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు అందరు కలిసి మరణించిన చుక్క నర్సింహ కుటుంబానికి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం నాయకులు పాల్గొన్నారు.

పలు చోట్ల అన్నదానం

నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలో గ్రామ పెద్దలు ఆంజనేయ గుడి దగ్గర ఏర్పాటుచేసిన మట్టి వినాయకుని విగ్రహం దగ్గర పూర్వ విద్యార్థులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం పెబ్బేరు జిల్లా పరిషత్ బాలుర పాఠశాల 10వ తరగతి 2000-01 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు.వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం దగ్గర శుక్రవారం మధ్యాహ్నం మిరియాల బసవయ్య మిరియాల శ్రీనివాసులు మిర్యాల నరేష్ కుటుంబ సభ్యులు అన్నదాన చేశారు.కార్యక్రమంలో భరత్, రాముని నీలేశ్, శ్రీధర్, మహేష్, రామ్మోహన్ ,శంకర్ తోపాటు వాసవి క్లబ్ సభ్యులు, వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ లక్ష్మీదేవమ్మ సేవలు మరువలేనివి

- కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ మరణం బాధాకరం
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు
- సిపిఎం కార్యాలయంలో ఘన నివాళులు

నవతెలంగాణ - వనపర్తిరూరల్

లక్ష్మీదేవమ్మ మరణం బాధాకరమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో ఈమె మరణం చాలా బాధాకరమని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని, వారు చేసిన ఉద్యమాలు కార్యకర్తలు నాయకుల పై చూపించే ప్రేమ అభిమానం మరువలేనిదన్నారు. ఆమెకు విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

వనపర్తి : కమ్యూనిస్టు పార్టీ నాయకురాలుగా లక్ష్మీదేవమ్మ సేవలు మరువలేనివని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన లక్ష్మీ దేవమ్మ శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమెకు నివాళులర్పిస్తూ



సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఉమ్మడి జిల్లా నాయకురాలిగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం పని చేశారన్నారు. సీపీఐ(ఎం) పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి మార్క్సిజం, లేనినిజం ఆలోచన విధానాలకు కట్టుబడి పనిచేశారన్నారు. పార్టీ విధానాలకు కట్టుబడి ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ఉద్యమాల్లో ఉన్నారని తెలిపారు. అప్పట్లో మహబూబ్నగర్ జిల్లా కరువు కాటకాలతో విలవిలలాడుతున్న సమయంలో అంబలి కేంద్రాలు పెట్టి పేదల ఆకలి తీర్చారన్నారు. జిల్లాలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని వారు చేసినా ఉద్యమాలు కార్యకర్తలు నాయకులపై చూపిన ప్రేమ అభిమానం మరువలేదని కొనియాడారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఉద్యమంలో కీలకంగా పని చేశారని, అలాంటి నాయకురాలు మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరమన్నారు. లక్ష్మీదేవమ్మ ఆశయాలను, ఆదర్శాలను తీసుకోని సిపిఎం కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మండ్ల రాజు, నాయకులు, ఉమా సాయిలీల, మహేష్ సుగుణమ్మ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఏచూరికి ఘన నివాళ్లు





ఆత్మకూరు



మదనాపురం :

వనపర్తి రూరల్ : ఎస్ఎఫ్ఐ పూర్వ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేస్తూ నివాళులర్పించారు ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం ఆది మాట్లాడుతూ 1974లో ఎస్ఎఫ్ఐ లో చేరిన సీతారాం ఏచూరి జే ఎన్ యు చేరి యూనివర్సిటీ సమస్యల పైన పోరాడారని ఆయన అన్నారు ఎమర్జెన్సీ కాలంలో విద్యార్థి హక్కులపై పోరాడుతూనే నాటి ప్రధాని ఇందిరాగాంధీ ముందు ధైర్యంగా నిలబడి కొట్లాడారని వారన్నారు. 1977 ,78 లో వరుసగా మూడుసార్లు జేఎన్ యు విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా పని చేశారని ఆయన గుర్తుకు చేశారు. 1984లో జాతీయ అధ్యక్షులుగా పనిచేశారని ఆ కాలంలో ఈ దేశంలో ఎస్ ఎఫ్ ఐ అనేక నిర్బంధాలను ఎదుర్కొని బలమైన విద్యార్థి సంఘంగా ఎదిగి అన్ని విశ్వవిద్యాలయాలను విజయ బావుట ఎగురవేసిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్, కుమార్, రమేష్, భరత్ ,సాయి, నీలోత్సవ్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

వీపనగండ్ల.: సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి అకాల మృతి చెందడం పట్ల మండల కేంద్రంతో పాటు బొల్లారం, గోవర్ధనగిరి పలు గ్రామాలలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. వీపనగండ్లలో సీతారం ఏచూరికి చిత్రపటానికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి సీనియర్ నాయకులు బాలస్వామి, సిహెచ్ వెంకటయ్య,మాందాపురం నరసింహ ,మండల కార్యదర్శి సభ్యులు మురళి గోవర్ధనగిరి లో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి,మహబూబ్ పాషా సీనియర్ నాయకులు ఉన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఆశన్న మురళి, నాయకులు బత్తుల రాముడు, నక్క ఆంజనేయులు, శ్రీనివాసులు, రామకృష్ణ, నవీన్, తిరుపతయ్య, వెంకటయ్య ,తదితరులు పాల్గొన్నారు

పెబ్బేరు :ఎర్రజెండా ముద్దుబిడ్డ సీతారాం ఏచూరి అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండి పెద్ద కాజా అన్నారు. శుక్రవారం పెబ్బేరు మండల కేంద్రం సుభాష్ చౌరస్తాలో కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలోజి బాలయ్య నాయకులు ఆరు భాస్కర్ హమాలీ సంఘం అధ్యక్షులు ఆంజ నేయులు, భీముడు పాల్గొన్నారు.

మదనాపురం: సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శిసీతారాం ఏచూరి ఎర్ర సూర్యుడుకు కొత్తకోట మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొబ్బిలి నిక్సన్,నెల్లూరు రమేష్, భాస్కర్ ,మొగులన్న, వెంకటేష్, గట్టన్న, రాజు, ఎర్రన్న, పెద్దరాజు ,పెద్ద గొల్ల రాములు నరసింహ, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం :సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శిసీతారాం ఏచూరి ఎర్ర సూర్యుడి జ్ఞాపకాలను మరువబోమని మండల కార్యదర్శి మ్యాతరి వెంకట్ రాములు అన్నారు.మదనాపురం మండల కేంద్రంలో శుక్రవారం ఏచూరి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకట్ రాములు,కోటకొండ చెన్నయ్య, నాగరాజు, గోపాల్, విజయ్, అంజి తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు:అమరచింత పట్టణాలలో శుక్రవారం వామపక్షాల ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం కి ఘన నివాళులర్పించారు. ఆత్మకూరు పట్టణంలో గాంధీచౌకు నందు వామపక్షాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ రాజు, సీనియర్ నాయకులు ఎండి మహిముద్,సీపీఐ నాయకులు శ్రీ హరి, సిపిఐ మాస్ లైన్ నాయకులు ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి రాబర్ట్, వామపక్ష పార్టీల నాయకులు నరసింహ శెట్టి ,బాలకృష్ణ, నరసి ంహయ శెట్టి, లక్ష్మి నారాయణశెట్టి, భారతీయుడు, ఇస్మాయిల్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

అమరచింత : సీపీఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు సీతారాం ఏ చూరి ఎస్ఎఫ్ఐలో సభ్యుడిగా చేరి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని, పార్లమెంటు లో ఎన్నికైన ముఖ్య నాయకుడు ,సమస్యలను తీసుకురావడంలో ప్రశ్నలు సంధించే సభ్యుడుగా రాజ్యసభ సభ్యులు ఏచూరి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కార్యక్ర మంలో మండల కార్యదర్శి జీఎస్ గోపి, బి వెంకటేష్ ,శ్యాం సుందర్, బుచ్చన్న ,నరసింహ ,వెంకటేశ్, రవి, బాలకృష్ణ ,కరుణాకర్ రాఘవ , తదితరులు పాల్గొన్నారు.



వీపనగండ్ల



పెబ్బేరు :

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి : విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించడంతో పాటు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఉదయం శ్రీరంగాపూర్ మండలంలోని ఎస్సి వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. వసతి గృహంలో డార్మిటరీ ని పరిశీలించడంతో పాటు ఆహార పదార్థాల నిలువ రిజిస్టరు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆహార పదార్థాల సామాగ్రి వచ్చినప్పుడు విధిగా మెస్ కమిటీ విద్యార్థుల సంతకాలు రిజిస్టరులో తీసుకోవాలని సూచించారు.వసతి గృహం ఆవరణలో ఉన్న గుంతలో నీటి నిల్వను గమనించిన కలక్టర్ ఉపాధి హామీ పని ద్వారా గుంతను పూడ్చించాలని ఎంపీడీఓ ను ఆదేశించారు.రంగాసముద్రం నుండి నీటి విడుదల జరిగినప్పుడు దిగువన నిర్ణీత కాలువ లేకపోవడం వల్ల నీరు పంట పొలాల వెంట అధికంగా పారడంతో పంటలు కొట్టుకుపోతున్నాయని రైతులు కలక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ ఇరిగేషన్ శాఖ ద్వారా సర్వే చేయించి పరిష్కార మార్గాలు చూస్తామని చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధించాలి

రంగాపూర్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించిన కలక్టర్ ఆంగ్ల మాధ్యమంలో బోధించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అంగన్వాడి కార్యకర్త పోస్టు గత మూడు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న విషయాన్ని గ్రామస్తులు కలక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే భర్తీ చేస్తామని చెప్పారు.రంగాపూరు ఘాట్ వద్ద పోలీస్ పహారా పెట్టండివినాయక నిమజ్జనానికి రంగపూర్ ఘాట్ వద్దకు తీసుకువస్తే ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను, ఎంపీడీఓ ను ఆదేశించారు.

పెబ్బేరు - వనపర్తి రహదారి విస్తరణ పనులు ప్రారంభించండి

పెబ్బేరు : నుండి వనపర్తి వెళ్లే రహదారి విస్తరణ పనులు రోడ్డు పై నుండి విద్యుత్ స్తంభాలను పక్కకు జరపాల్సి ఉండటంతో విస్తరణ పనులు ఆగిపోయినట్లు మున్సిపల్ కమిషనర్ కలక్టర్ దృష్టికి తెచ్చారు. పరిశీలించిన కలక్టర్ విద్యుత్ స్తంభాలు మార్చేందుకు అవసరమైన నిధులు మున్సిపాలిటీ నుండి సగం ఇవ్వాలని మిగిలిన సగం కలెక్టర్ ప్రత్యేక నిధుల నుండి ఇవ్వనున్నట్లు తెలిపారు. వారం లోపల రోడ్డు విస్తరణ పనులు పునఃప్రారంభం కావాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.పెబ్బేరు మున్సిపాలిటీ లో ఉన్న మహాత్మ జ్యోతి భా పాపులే బీసీ బాలికల గురుకుల పాఠశాలను కలక్టర్ సందర్శించారు. మరో భవనంలోకి మార్చవలడిందిగా ప్రిన్సిపాల్ కలక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలక్టర్ మంచి భవనం చూసి ప్రతిపాదనలు పంపాలని మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ నీ సూచించారు.

గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిపించే విధంగా చర్యలు తీసుకోవాలి



పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలక్టర్ ఏ.ఎన్ సి., ఈ.డి.డి. రిజిస్టర్లను పరిశీలించారు. మొదటి త్రైమాసికంలో నమోదు చేసిన గర్భిణీలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ సమయానికి వైద్యం అందిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ప్రసవం జరిపించే విధంగా చూడాలని సూచించారు.పెబ్బేరు మండల అభివృద్ధి అధికరింకార్యాలయంలో స్థానిక సంస్థల ఎలక్టరల్ రోల్ ప్రకటనను పరిశీలించిన కలక్టర్ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకారం శుక్రవారం అన్ని పంచాయతీ కార్యాలయాల్లో, మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఓటరు జాబితా ప్రకటించాల్సి ఉండగా జిల్లా కలెక్టర్ పెబ్బేరు ఎంపీడిఓ కార్యాలయంలో తనిఖీ చేశారు. జాబితాలో ఏమైనా తప్పులు ఉన్నాయా అని పరిశీలించారు.పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఆది శేషు, మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ, శ్రీరంగాపూర్, పెబ్బేరు తహశీల్దార్లు, ఎంపీడీఓ, డిప్యూటీ డి.యం అండ్ హెచ్. ఒ డా. సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రవలిక, మెడికల్ ఆఫీసర్, పాటశాల ఉపాధ్యాయులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

శాంతి భద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు

నవతెలంగాణ వనపర్తి రూరల్

శాంతి భద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ నిర్దేశించారు ఇటీవల పరిణామాలను దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్ సైబరాబాద్ రాచకొండ పోలీస్ కమిషనర్లతో జిల్లాల ఎస్పీలతో డైరెక్టర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్లోని ట్రై కమిషనరెట్ లతోపాటు జిల్లా ఎస్పీలతో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ఆయన అన్నారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎవరైనా ప్రయత్నిస్తే చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల మూడు నుండి 30 తారీకు వరకు పోలీస్ యాక్ట్ అమలులో ఉంటు ందని జిల్లాలో ఎలాంటి ధర్నాలు ర్యాలీలు రాస్తారోకోలు సభ్యులు సమావేశాలు నిర్వహించకూడదని ఆయన అన్నారు ఎవరైనా నిర్వహించాలనుకుంటే ముందస్తుగా పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు.విద్యార్థుల విద్యాబాలసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్ త కూడిన డీజే సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగిందని మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే డిఎస్పి అనుమతి పొందాలని ఆయన సూచించారు నిబంధనలను అతిక్రమించి డీజే వినియోగించే వారిపై సెక్షన్ 30 పోలీస్ శాఖ ప్రకారం కేసులు నమోదు చేసి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు

పండుగలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి.

నవతెలంగాణ -ఆత్మకూర్.,

అమరచింత పట్టణంలో బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపాన్ని ఎస్సై బి సురేష్ .గురువారం రాత్రి సందర్శించారు. పట్టణంలోని బీసీ కాలనీలోని శివపార్వతి గణేష్ వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా అమర చింత మండలం ఎస్సై బి.సురేష్ ప్రారంభించి భక్తులకు అన్నం వడ్డించి,కాలనీలో ఉన్న యువతకు వినాయకుడి నిమజ్జన సమ యంలో తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు.వినాయకుడు మండప నిర్వాహకులు,యువకులు ఎస్సై బి.సురేష్ గారిని ఆత్మీయంగా సన్మానించుకుని ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో శివపార్వతి గణేష్ నగర్ నిర్వాహకులు, బీమ, సురేష్ మరియు కాలనీ యువకులు, పెద్దలు తదితరులుపాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు చేయడం సరైన చర్య కాదు :బీఆర్ఎస్

నవతెలంగాణ ఆత్మకూరు.

,మంత్రి హరీష్ రావు గారిని మరియు బి.ఆర్ఎస్ ఎమ్మెల్యే లను మరియు నాయకులను అక్రమంగా హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. హరీష్ రావుగారి పిలుపు మేరకు అరెస్ట్ కు నిరసన గా హైదరాబాద్ వెళ్తున్న బి.ఆర్.యెస్ పార్టీ నాయకులనుఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో పోలీసులు అక్రమంగా ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టులతో నిరసనలు ఆపలేరు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్యని కుని చేస్తుంది, పేరుకే ప్రజా పాలన కానీ చేసేది అంత నియంత పాలన ఇకనైనా అక్రమ అరెస్టులు మానుకోవాలి, హరీష్ రావు గారిని వెంటనే విడుదల చేయాలి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడికి తగిన న్యాయం జరగాలి అని పేర్కొన్నారు..అరెస్ట్ అయిన వారిలో బి.ఆర్.యెస్ మండల పార్టీ అధ్యక్షులు రవి కుమార్ యాదవ్ గారు, కౌన్సిలర్ చెన్నయ్య గారు, మండ్ల రామకృష్ణ గారు, కో అప్షన్ మెంబర్ బి.ఆర్.ఎస్వీ మక్తల్ నియోజికవర్గా అధ్యక్షులు రియాజ్ అలీ, సీనియర్ నాయకులు వీరేశలింగం, బి.ఆర్.యెస్ టౌన్ ప్రెసిడెంట్ జానకి రాములు , బి.ఆర్.యెస్ మైనార్టీ నాయకులు మోసిన్ సెల్ మండల అధ్యక్షులు కర్రె శ్రీను , బి.ఆర్.ఎస్ యూత్ అధ్యక్షులు ఆఫ్రోజ్, బి.ఆర్.యెస్ నాయకులు సోంబాబు అనిల్ , శేఖర్ , మస్యం , అబ్దుల్లా , యూనుస్ అమీర్ తదితరులు అరెస్ట్ అయ్యారు.

వనపర్తి రూరల్ : గురువారం రాత్రి 11 30 నిమిషాల ప్రాంతంలో వాళ్ల వాళ్ల నివాసాలలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాదవ్ మండల నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం సరైన చర్య కాదని డిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పార్టీ ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయిపించి మమ్మల్ని అరెస్టు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.అరెస్టు అయిన వారిలో కౌన్సిలర్ నాగన్న యాదవ్, కంచెరవి, నాయకులు ,మండల నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధియా అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ విజయకుమార్, మాధవరెడ్డి ,నాగవరం నరేష్, దేవర్ల నరసింహ, శంకర్ నాయక్ ,చిట్యాల రాము, వాస్యా నాయక్ తదితరులు ఉన్నారు

ఘనంగా హిందీ దినోత్సవ సంబురాలు

నవతెలంగాణ- మదనాపురం

దేశాన్ని ఏకతాటిపైకి తీసుకురావడంలో హిందీ భాష ఎంతో తోడ్పడిందని ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి అన్నారు. మదనాపురం మండల కేంద్రములోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేడు హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జాతీయ హిందీ దినోత్సవ సభురాలను ఘనంగా జరిపారు.ఇందులో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు చిత్రలేఖనం, పాటలు,నృత్యాలు, ఉపన్యాసముల పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.హిందీ భాషా ఉపాధ్యాయురాలు శివలీల, విజయలక్ష్మిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు మద్దిలేటి,మహేందర్ గౌడ్, సుదర్శన్ రావు,ఈశ్వర్ లాల్, పాండురంగయ్య, వెంకటేశ్వర్లు,ప్రసాద్, రామకృష్ణ,శిరీష,వెంకట స్వామి,కృష్ణ ప్రసాద్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైన్ షాప్ తరలించాలని సంతకాల సేకరణ.

నవతెలంగాణ- ఆత్మకూర్

అమరచింత మున్సిపల్ కేంద్రంలో ప్రధాన రహదారి పక్కల ఉన్న వైన్ షాపును పట్టణ శివారులోకి తరలించాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ప్రజలతో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ఉపాధ్యక్షులు శ్యాంసుందర్. ఎస్. అజయ్ మండలనాయకుల.విజయ్ మోష. లింగన్న. యశోద. సుమిత్ర. మన్యం రాములు. తదితరులుపాల్గొన్నారు.



ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలి : కలెక్టర్

నవతెలంగాణ-కందనూలు

ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీపురం గ్రామంలో ఆకస్మికంగా పర్యటించారు. పల్లె దవఖానను సందర్శించారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించి సీజనల్ వ్యాధుల నివారణకు అంకిత భావంతో కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. ఓపెన్ ప్లాట్లు, జనావాసాల మధ్య ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నట్లు గమనిస్తే ఆయిల్ బాల్స్ వేయాలని, గంబూషియా చేప పిల్లలను వదలాలని, పిచికారీ మందు వేయించాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయించాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారీగా నివేదికలు తెప్పించుకుని నిశిత పర్యవేక్షణ జరపాలన్నారు. జిల్లా, రెవెన్యూ డివిజన్, పీహెచ్‌సీల స్థాయిలో రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేయాలని, ఎక్కడైనా సీజనల్ వ్యాధులు ప్రబలితే ఈ బృందాలు తక్షణమే స్పందించాలన్నారు. ప్రతి ఇంటిని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సందర్శించాలన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకరమైన విష జ్వరాల వల్ల అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పల్లె దవఖానాను పరిశీలించి ప్రతిరోజు ఔట్ పేషంట్స్ ఎంత మంది వస్తారు, పల్లె దవఖానాలో ఉన్న మందుల వివరాలు దవఖానకు వచ్చే ప్రజల వివరాలను వైద్యుడు రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవి నాయక్, ఎంపీడీవో కోటేశ్వర్, రెడ్‌క్రాస్ సెక్రెటరీ కుమార్, వైద్య సిబ్బంది ఉన్నారు.

మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక..

నవతెలంగాణ-వెల్దండ



మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల ఆవరణలో శుక్రవారం మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక కోసం మండల స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆ గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు క్రీడలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అండర్-14, అండర్-17 విభాగాలలో బాల, బాలికలకు ఖో ఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. మండలస్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల జట్టుకు ఎంపిక చేసినట్లు మండల విద్యా ధికారి చంద్రుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి సత్య పాల్ రెడ్డి, ఎస్సై కురుమూర్తి, పాఠశాల ప్రిన్సిపాల్ పుష్పలత, నోడల్ అధికారి రవీందర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఈటీ, పీడీలున్నారు.

వంటమనిషి పోస్టులకు ఇంటర్వ్యూలు..

నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల వసతి గృహంలో కేర్ టేకర్ పోస్టుకు, వంట మనిషి పోస్టుకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల విద్యాధికారి చంద్రుడు, మండల పరిషత్ అధికారి సత్యం పాల్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ పుష్పలతల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేర్ టేకర్ పోస్టుకు 13 మంది దాకా చేసుకోగా 7 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని, అలాగే వంట మనిషి పోస్టుకు 5 మంది దరఖాస్తు చేసుకోగా 4 ఇంటర్వ్యూలకు హాజరైనట్లు తెలిపారు. ఇంటర్వ్యూ ఫలితాలను త్వరలో విడుదల చేస్తామని తెలిపారు.

మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలు వెంటనే చేపట్టాలి

- ఎంఎస్‌టీఎఫ్ రాష్ట్ర కోశాధికారి రాధాకృష్ణ

నవతెలంగాణ-వెల్దండ

రాష్ట్రంలోని మోడల్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీలను వెంటనే చేపట్టాలని ఎంఎస్‌టీఎఫ్ రాష్ట్ర కోశాధికారి రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం వెల్దండలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని హైకోర్టు కోర్టు తీర్పునివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే బదిలీలు చేపట్టి ఉపాధ్యాయులు ఇబ్బందులను తీర్చాలని ఆయన కోరారు.

నూతన తహసీల్దారుగా మురళీమోహన్

నవతెలంగాణ- వంగూరు

అచ్చంపేట తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మురళీ మోహన్ శుక్రవారం వంగూరు మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. రెవెన్యూ కార్యాలయంలో సమస్యల పరంగా రైతులకు ప్రజాప్రతినిధులకు సానుకూలంగా ఉండి పనుల పట్ల శ్రద్ధ వహించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఇక్కడ విధులు నిర్వహించిన తహసీల్దార్ కిరణ్మయి బదిలీపై తాడూరుకు వెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిటీ వెంకటరమణ, ఆర్ఐ సుధారాణి, వసీం, ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

నూతన తహసీల్దారుగా జీ.కే.మోహన్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల నూతన తహసీల్దారుగా జీ.కే.మోహన్ శుక్రవారం పదవి బాధ్యతలను తీసుకున్నారు. తహసీల్దార్ జీ.కే.మోహన్ తిమ్మాజిపేట మండల తహసీల్దారుగా పనిచేశారు.అక్కడ నుండి బదలి అయ్యి మండల తహసీల్దారుగా వచ్చారు.ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దార్ యూసుఫ్‌అలీ కలెక్టరేట్‌కు బదిలి అయ్యారు.

ఆత్మహత్యలపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-వంగూరు

వంగూరు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ప్రపంచ ఆత్మ హత్యల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు అవగాహన కల్పించినట్లు డాక్టర్ శృతి పేర్కొన్నారు. భగవంతుడు జన్మ ఇచ్చింది స్వల్ప కారణాలకు అర్థాంతరంగా తనువు చాలించడానికి కాదని, కన్న తల్లిదండ్రులు తమ సంతానం ఎలా ఉన్నా అనందంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్లు పద్మ, రోజమ్మ మరియు స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

ఘనంగా ఆర్.కృష్ణయ్య జన్మదినం

కందనూలు : జిల్లా కేంద్రంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు, కాళ్ళ నిరంజన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణ య్య 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీని యర్ ఉద్యోగ సంఘం నాయకులు కె.శ్రీనివాసులు, జిల్లా కన్వీనర్ రవీందర్ గౌడ్, యువసేన అధ్యక్షులు నేష లక్ష్మయ్య రైతు సంఘం అధ్యక్షులు నిరంజన్ యాదవ్, బీజేవైఎం జిల్లా యువ మోర్చ నాయకులు, బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

3

నాగర్‌కర్నూల్

శనివారం | సెప్టెంబర్ 14, 2024 | www.navatelangana.com

28 నుంచి జాతీయ కౌన్సిల్ ఐఎఫ్‌డబ్ల్యూజే సమావేశాలు

నవతెలంగాణ-అచ్చంపేట



ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జాతీయ కౌన్సిలింగ్ సమావేశాలు ఈనెల 28 నుంచి 30 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మతుర పట్టణంలో జరుగుతున్నాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి కాలూరి శ్రీను, జాతీయ కౌన్సిల్ సభ్యులు దుమర్ల భాస్కర్ తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపైన, జర్నలిస్టుల హక్కులు, బాధ్యతలు తదితర అంశాలపైన జాతీయ కౌన్సిల్ సమావేశాలలో చర్చిస్తామన్నారు. భారత రాజ్యాంగంలో ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 20, 30ఏళ్లుగా పత్రిక రంగాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు నేటికి ఇళ్లస్థలాలకు నోచుకోలేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అర్హత గల జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలలో, అనారోగ్యాలతో చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాజం కోసం అలుపెరగని కృషి చేస్తున్న జర్నలిస్టు పిల్లలకు కార్పొరేట్ పాఠశాలలో పూర్తిగా ఉచిత విద్యను అందించే విధంగా ప్రభుత్వం ఖచ్చితమైన ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

భవిష్యత్ తరాలకు ఆదర్శం ఏచూరి

- రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్

నవతెలంగాణ-తెలకపల్లి

భవిష్యత్ తరాలకు ఆదర్శం సీతారం ఏచూరి ఆదర్శ భావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాస్ లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తా వద్ద సీపీఐ(ఎం) తెలకపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారా ఏచూరి చిన్ననాటి నుండి వామపక్ష భావజాలమైన ఎస్ఎఫ్ఐలో చేరి జేఎన్‌యూలో మూడు సార్లు కార్యదర్శిగా సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యునిగా పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభ సభ్యునిగా ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఆల్ ఇండియా పార్టీకి జాతీయ కార్యదర్శిగా అనేక పదవులు నిర్వహించారన్నారు. వామపక్షవాదిగా ఆర్థికవేత్తగా సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. తను చనిపోతు కమ్యూనిస్టు విలువలు పాటించాలని తన పార్థీవ దేహాన్ని వైద్యులకు అప్పచెప్పారన్నారు. అంతటి ఆదర్శపాడు సీతారాం ఏచూరి అని కొనియాడారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కమిటీ ఏచూరి కుటుంబానికి ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎం.విజయ గౌడ్, నందిపేట భాస్కర్, రామకృష్ణ, జగదీష్, హుస్సేన్ ఉన్నారు.

అచ్చంపేట : అచ్చంపేటలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలదండ వేసి ఘన నివాళులు అర్పించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులున్నారు.



అచ్చంపేట..

వంగూరు : మండలంలోని రంగాపూర్, పోల్కంపల్లి, జాజాల గ్రామాలలో సీపీఐ(ఎం) అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి వివిధ గ్రామాల శాఖల ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింత రూనీ్స, మాజీ సర్పంచ్ చెర్క శ్రీనివాసులు, రంగాపూర్ శాఖ గ్రామ కార్యదర్శి రచమళ్ళ శ్రీను, బండపల్లి బాలస్వామి, శివరాములు, అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య, బండి రాములు, దొడ్ల జగన్, సుల్తాన్, ఓరే యాదయ్య, సత్యనారాయణ, దొడ్ల శ్రీను, భీమరాజు, రామకృష్ణ, ఉదయ్ కిరణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కందనూలు : తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ కార్యాలయంలో సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటేష్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.సత్యనారాయణ, నాయకులు కొత్త నరసింహ, లింగం, క్రాంతి, మహేష్ పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో శ్రీనివాస పద్మావతి జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ మాజీ జాతీయ అధ్యక్షుడు సీతారాం ఏచూరి సంతాప సభను నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారాసింగ్, నాయకులు రాజేష్, అభిరామ్, కిరణ్, జయవర్ధన్ పాల్గొన్నారు.



కందనూలు..

పెంట్లవెల్లి : మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణంలో సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి.ఈశ్వర్, మండల నాయకులు హనుమంతు, తెల్లగౌడ్ తిమ్మస్వామి, లక్ష్మను, కృష్ణ, దేవరాజు, సరస్వతి, సీఐటీయూ జిల్లా నాయకురాలు చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు : సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పట్ల మండల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్, మండల నాయకులు ఎండీ.లాల్ మహమ్మద్, ఆంజనేయులు, మాసయ్య, సలీం, పజిల్, రామచంద్రయ్య, మహబూబ్ పాషా ఉన్నారు.

తాడూరు : మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం బస్టాండ్ సెంటర్‌లో సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికి సీపీఐ(ఎం) మండల కమిటీ పక్షాన విప్లవ జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల ప్రధాన కార్యదర్శి అంతటి కాశన్న, డీహెచ్‌పెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్ము భరత్, బంగారయ్య, సీపీఐ(ఎం) నాయకులు కావాలి కాశన్న, వెంకటస్వామి, శంకర్, రామన్ గౌడ్, శ్యాంసుందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



బల్మూరు..

కల్వకుర్తి : కమ్యూనిస్టు యోధుడు, సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి పట్టణానికి చెందిన పలువురు సీపీఐ(ఎం) నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, జిల్లా నాయకులు అంజనేయులు, జేఏసీ నాయకులు సదానందం గౌడు, కూన స్కైలాబ్, గోపాల్, శ్రీనివాసులు, జగన్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



కల్వకుర్తి..



తెలకపల్లి..



వంగూరు..



పెంట్లవెల్లి..



తాడూరు..

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు

నవతెలంగాణ-కందనూలు

జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం కింద పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా, అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు 8 నెలల నుంచి పెండింగ్ బిల్లులు రాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని బిల్లుల చెల్లింపులు అధికారులు తీవ్రంగా జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం మాత్రం కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని మాయ మాటలు చెబుతూ ఉట్టి మాటలతో కాలం గడుపుతుందన్నారు. అదేవిధంగా తెలంగాణ నూతన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాక ముందుకు తన ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.18 వేల వేతనం చెల్లిస్తామని అధికారంలోకి వచ్చి 9మాసాలు అయిపోతున్న ఇప్పటి వరకు మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించి వేతనాల సమస్య గురించి కానీ పెండింగ్ బిల్లుల సమస్య గురించి గానీ పట్టించుకోవడం లేదన్నారు ఇప్పటికైనా తెలంగాణ నూతన ప్రజా ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే నిలుపుకోవాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని కార్మికులకు కాటన్ వస్త్రాలు ఇవ్వాలన్నారు. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, సబ్సిడీపై 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, ఉపాధ్యక్షులు మల్లేష్, రైతు సంఘం జిల్లా నాయకులు లక్ష్మణ్, విజయ్ గౌడు, వెంకటయ్య, గౌరమ్మ, పార్వతమ్మ, జహీదా, రాములమ్మ, గీతారాణి, శాంతమ్మ నిర్మల, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



కేవీకే పాలెంలో వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలో కృషి విజ్ఞాన కేంద్రం పాలెంలో వ్యవసాయ విస్తరణ అధికారులకు వ్యవసాయంలో నూతన సాంకేతికతపై అవగాహన, శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ టి.ప్రభాకర్ రెడ్డి ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ కేవీకే పాలెం మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ఆధ్వర్యంలో స్పెషల్ ప్రాజెక్ట్ ఫర్ కాటన్‌లో భాగంగా అధిక సాంద్రత పత్తి సాగుపై ఎక్కువ విస్తీర్ణంలో ప్రదర్శన క్షేత్రాలను నిర్వహించామన్నారు. ఈ సాంకేతిక ప్రాముఖ్యతను రైతులకు తెలియజేస్తూ తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ దిగుబడి ఏ విధంగా సాధించాలని అవగాహన కల్పిస్తున్నామన్నారు. అధిక సాంద్రత పత్తి, ఇతర ప్రధాన పంటల్లో పోషకాల ఆధారిత ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ శాఖ ఎస్‌డీఏ నాగర్‌కర్నూల్ అధికారి పూర్ణచంద్రారెడ్డి, 40 మంది ఏఈవోలు, కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ బి.రాజశేఖర్, కె.రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి : మాజీ జడ్పీటీసీ

నవతెలంగాణ-పెంట్లవెల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి మానుకోవాలని మాజీ జడ్పీటీసీ చిట్టెమ్మ సురేందర్‌గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని నిర్బంధించడాని వ్యతిరేకిరిస్తూ శుక్రవారం బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. నిరసనకు దిగిన బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను నిర్బంధించడం చట్ట విరుద్ధమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరిని మానుకోవాలని, కక్షపూరితమైన రాజకీయాలకు స్వస్తి పలకాలని అరికెపూడి గాంధీ కౌశిక్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమామహేశ్వరి రాజేష్, పీఏసీఎస్ అధ్యక్షులు విజయ రామారావు, జటప్రోలు మాజీ సర్పంచ్ ఎస్కే కాజా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుల వెంకటేశులు పాల్గొన్నారు.

వంగూరు : బీఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పిలుపు మేరకు ధర్నాకు వెళ్తుండగా ఉదయాన్నే మండల పోలీస్‌లు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ అక్రమ అరెస్టులపైన మండల బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు గణేష్ రావు, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం మొండి వైఖరిని ప్రశ్నిస్తూ చేతనైతే మీరిచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయండి. కానీ ప్రజాస్వామ్యబద్ధంగా బీఆర్ఎస్ నాయకులను అక్రమ అరెస్టులు చేయడం సరికాదన్నారు. అలాగే మండలంలో ఎలాంటి అభివృద్ధి కావట్లేదని ఒక కొండారెడ్డిపల్లి గ్రామం మాత్రమే అభివృద్ధి అవుతుందన్నారు. మిగతా గ్రామాలు అభివృద్ధి జరగట్లేదని వీళ్ళు వాపోయారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గారండీల అమలు విఫలమైందన్నారు.అచ్చంపేట నియోజకవర్గంలో ప్రజా పాలన అంటూ ప్రజలను మోసం చేస్తున్నారు.



వెల్దండ..

వెల్దండ : రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకుల అరెస్టు నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ గౌడ్, మండల నాయకులు మధుసూదన్ రెడ్డి, నిరంజన్, యాదగిరి, కొండల్ యాదవ్, సత్యనారాయణ, శ్రీనివాస్, గణేష్, ప్రభాకర్, రమేష్ ఉన్నారు.



పెంట్లవెల్లి..



వంగూరు..

నూతన ఓటర్ లిస్టు ప్రతులను విడుదల



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నూతన ఓటర్ లిస్ట్ ఆఫ్ ప్రతులను ఎంపీడీవో నాగేంద్ర విడుదల చేసినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి గ్రామానికి చెందిన 14 వార్డుల ఓటర్ లిస్టులను వార్డుల వారీగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉంటాయని, వాటిని అవసరమున్నవారు ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామపంచాయతీ కార్యాలయంలో వ్రాతపూర్వకంగా అందజేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేష్, ఏపీవో మంజుల, పెద్దకొత్తపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ నాగ శేషయ్య, రవీందర్, సాతాపూర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ కృష్ణయ్య, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాప్‌ల తనిఖీ



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల వ్యవసాయ అధికారి నీతి రెడ్డి మండలంలోని క్రిమి సంహారక మందుల దుకాణాలు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో శ్రీ మణికంఠ ఫర్టిలైజర్స్ సీడ్స్ పెస్టిసైడ్ షాపులో క్రిమిసంహారక మందులు రెండు మచ్చులు/శాంపిల్స్ తీసి పరీక్షా నిమిత్తం కొరకు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మలక్పేట్ పంపించినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కొల్లాపూర్ రూరల్ : మండలంలోని ఎన్మన్ బెట్ల గ్రామంలో శుక్రవారం మంచాల బాలమశమ్మ మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అలంపూర్ సురేందర్ రావు బాల మశమ్మ పార్థిన దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5వేలు అందించారు. కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రజిత భాస్కర్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పుట్ట కురుమయ్య, మాజీ అధ్యక్షులు గోవిందు గౌడ్, సీనియర్ నాయకులు మాదాసి కురువ కురుబ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బేవిని ధర్మయ్య, యాదవ సంగం గ్రామ మాజీ అధ్యక్షులు పాశం రామకృష్ణ, మాజీ వార్డ్ సభ్యులు సాయికుమార్ పాల్గొన్నారు.

22, 23న ఆటో యూనియన్ రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ-బిజినేపల్లి



మండలంలో ఆటో మోటార్ రంగ సమస్యల పరిష్కారం కోసం కొత్తగూ డెంలో ఈ నెల 22, 23 తేదీలలో నిర్వహించే ఆటో యూనియన్ మూడో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి చిన్న పాగ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 22, 23 తేదీలలో కొత్తగూడెంలో జరిగే ఆటో యూనియన్ మహాసభలను జయ ప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో జి.సత్యం, ఎండి.మహమూద్ పాషా, బాలగౌడ్, నాగరాజు పాషా, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-వెల్దండ

మండలం చెదురుపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల సీతారామయ్య 2 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని గ్రామ బీఆర్ఎస్ యువ నాయకులు పోలే అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ.3వేలు మృతుడి భార్య సాయమ్మకు అందజేశారు.కార్యక్రమంలో తిరుపతయ్య గౌడ్, డాకయ్య, సహదేవ్, శివ, మహేష్, శ్రీరాములు, బాలయ్య, అర్జున్ తదితరులు ఉన్నారు.

జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు 2024-25కు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కందనూలు

జిల్లాస్థాయి యువజనోత్సవాలు 2024-25కు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి వి.సీతారాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి యువజన సాంస్కృతిక పోటీలు ఈనె 28న మున్నూర్ కాపు ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9గంటలకు ప్రారంభమవుతాయన్నారు. జిల్లాస్థాయి సాంస్కృతిక ఉత్సవాల క్రింద, అనేక అంశాలలో యువజనులకు పోటీలు నిర్వహించచున్నట్టు వెల్లడించారు.జిల్లాకు సంబంధించిన కళాకారులైన యువతీ, యువకులకు ఈ క్రింది అంశాలలో పోటీలలో పాల్గొన్నా ల్సి ఉంటుందన్నారు. ఇందులో ముఖ్యంగా జానపద నృత్యం -సమూహం, జానపద నృత్యం-వ్యక్తిగత, జానపద పాట-సమూహం, జానపద పాట- వ్యక్తిగత, లైఫ్ స్కిల్స్, కాంపోనెంట్- కథా రచన, పోస్టర్ మేకింగ్, ప్రకటన, ఫోటోగ్రఫీ పోటీలలో, (నేపథ్య పోటీ) సైన్స్ అండ్ టెక్నాలజీలో ఆవిష్కరణ, Yuvakriti నందు హస్తకళ, టెక్స్ టైల్, వ్యవసాయ ఉత్పత్తుల నందు ప్రతీ అంశంలో విజేతలను నిర్ణయించి మొదటి స్థానం పొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపి క చేస్తారన్నారు. ఈ పోటీలో పాల్గొనే యువ కళాకారులు జిల్లాకు చెందిన వారై ఉండాలన్నారు.

పోటీలలో పాల్గొనే యువతీ, యువకుల వయస్సు పోటీ నిర్వహించు నాటికి 15ఏళ్ల నుంచి 29ఏళ్లలోపు ఉండాలని, పోటీలో పాల్గొనే అంశానికి సంబంధించిన సామగ్రిని సంబంధిత యువ కళాకారులు తమ వెంట తెచ్చుకోవాల న్నారు. జానపద నృత్యం బృందంలో 10మంది సభ్యులు 15నిమిషాల గరిష్ట కాలపరిమితి మించకుండా ప్రదర్శించా లన్నారు. సీడీలను, పెన్ డ్రైవ్‌లు గాని అనుమతించబడవు. జానపద పాటల బృందం 10మంది కంటే ఎక్కువ ఉండరా దన్నారు. రికార్డు చేయబడిన సీడీలను, పెన్ డ్రైవ్ గానీ అనుమతించబడవని కూడా ఆయన పేర్కొన్నారు. ఇతర పూర్తి వివరాలకు సెల్ ఫోన్ నెం.9493112095, 9059174909 లేదా నేరుగా జిల్లా యువజన, క్రీడల కార్యాలయం, రూమ్ నెం.జీ1, ఐడీఓసీ బిల్డింగ్, నాగర్ కర్నూల్ నందు సంప్రదించగలరు.

విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలి

- జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 33వేల నగదు సహాయం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

విద్యార్థులు విలువలతో కూడిన విద్యను నేర్చుకొని ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష సాధనకు కృషి చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నూతన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలికి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. చదువు తోపాటు క్రమ శిక్షణగా మెలగాలని సూచించారు. అనంతరం ఐపీఈ మార్చి 2024లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. తెలుగులో 99 మార్కులు సాధించిన 33 మంది విద్యార్థులకు తెలుగు లెక్చరర్ ఏ.జయలక్ష్మి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున 33వేలు నగదును అందజేశారు. కార్యక్రమంలో లెక్చరర్లు బి.వెంకన్న, వెంకటయ్య, శోభారాణి, తులసి, శంషాద్, విజయలక్ష్మి, అనూహ్య, కవిత, నరేష్ కుమార్, ఖయ్యూం, వివిధ పాఠశాలల ప్రధాన నోపాధ్యాయులు సత్యనారాయణ శెట్టి, ప్రేమలత విద్యార్థులు పాల్గొన్నారు.





సీతారాం ఏచూరికి ఘన నివాళి

నవతెలంగాణ - నారాయణపేట

సీపీఐ(ఎం) నాయకులు జిల్లా కేంద్రం లోని సీపీఐ(ఎం) కార్యాలయంలో శుక్రవారం సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిమిషం పాటు మౌనం పాటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభ లో జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామరెడ్డి , గోపాల్, బాల్‌రామ్ అంజిలయ్య గౌడ్ లు మాట్లాడుతూ మార్క్సిస్టు మహా మేధావి, సీతారాం ఏచూరి అని అన్నారు. ఎస్ ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమ కార్యకర్త నుంచి సీపీఐ(ఎం) నాయకులు జాతీయ కార్యదర్శిగా ఎదిగిన మహోన్నత నేత అని ఆయన సేవలను కొనియాడారు. పార్లమెంట్ సభ్యునిగా,రాజ్యసభ సభ్యునిగా దేశాల్లో ఎదుర్కొంటున్న సమస్య లపై స్పష్టంగా మాట్లాడుతున్న సేపు పార్లమెంటులో హాల్‌లో ఉన్న సభ్యులు ఎంతో ఆసక్తిగా వినేవారని అన్నారు. నమ్మిన సిద్ధాంతం పట్ల నిబద్ధతో పీడిత ప్రజల కోసం పట్టుదలతో పోరాడిన దీశాలి ఏచూరి అని అన్నారు. విప్లవ పోరాట నాయకుడు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఐ(ఎం) జాతీయ కార్య దర్శిగా సేవలందిస్తున్న ఏచూరి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి తన అమూల్య సలహాలు, సూచనలు చేసేవారన్నారు. నిప్పులాంటి మనిషి కమ్యూనిస్టు యోధుడు అకాలమృత్యువాతపడడం బాధకరమన్నారు. సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు. సీపీఎం నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్. శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ఈ సంతాప సభలో సీపీఎం జిల్లా నాయకులు జోషి, దస్తప్ప, బాలప్ప, శివకు మార్, కాశప్ప, నరహరి, బొమ్మన్‌పాడు అంతన్ గారి బాల్ రామ్, పవన్ పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

నవతెలంగాణ - మక్తల్

ఇందిరా మహిళ శక్తి పథకంతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుడేబల్లూర్ గ్రామ టై రోడ్ వద్ద లక్ష్మి మహిళా గ్రామైఖ్య సంఘం రూ. 5 లక్షల రుణంతో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్‌ను కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం మహిళ శక్తి పథకం ఆర్థిక చేయూతనందించి ప్రోత్సహిస్తుందన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరిచే దిశగా కృషి చేస్తోందని, మహిళలు పథకాలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. క్యాంటీన్‌లో నాణ్యమైన బోజనాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, డీఆర్డీఏ మొగులప్ప, అసిస్టెంట్ డీఆర్డీఎ అంజయ్య మైనారిటీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేక అధికారి ఖలీల్, తహసిల్దార్ దయాకర్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షు రాలు చంద్రకళ, జిల్లా, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వేధింపులకు గురిచేస్తే చర్యలు తప్పవు

- షీ టీమ్ పోలీసులు



నవతెలంగాణ - నారాయణపేట

మహిళలు, అమ్మాయిలను వేధింపులకు గురిచేస్తే చర్యలు తప్పవని షీ టీమ్ పోలీసులు బాలరాజు, సమీనా హెచ్చరించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు .. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పళ్లవీధిలో మహిళలకు విద్యార్థులకు మహిళా చట్టాల పైన, సీసీ కెమెరాలు, సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పరిధిలో ఎవరైనా మహిళలను లైంగికంగా, మానసికంగా వేధించిన అలాంటి వారి సమాచారం ఇవ్వాలని, వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు.ఎవరైనా లైంగికంగా వేధించిన, మానసికంగా బాధ పెట్టిన, సోషల్ మీడియా ద్వారా ఫోన్లో అనుచిత పోస్టులు చేసిన, పిల్లలు స్కూల్‌కి వెళ్లి వచ్చే సమయంలో వేధించిన అలాంటి వారి వివరాలు షీ టీమ్ నెంబర్ 8712670398కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. కాలనీలలో ఎవరైనా కొత్త (అపరిచిత) వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని , కాలనీలో దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిం చారు. సైబర్ నేరగాళ్ల మోసపూరితంగా లాటరీ తలిగిందని, ఎలాంటి ఇం ట్రెస్ట్ లేకుండా లోన్స్ వస్తుందని, తమకు సంబంధించిన వారి డీపీ ఫోటో పెట్టుకుని డబ్బులు ఇవ్వాలని అడిగిన అలాంటి వాటిని నమ్మరాదని, ఒకవేళ సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు చెన్నయ్య కాలనీ మహిళలు పాల్గొన్నారు.

బాంబు డిస్పోసల్ స్క్వాడ్ ఆకస్మిక తనిఖీ



నవ తెలంగాణ - ఊట్కూర్

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రత చర్యలు భాగంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. ఉట్కూర్ మండల కేంద్రంలో బాంబు డిస్పోజల్ పోలీస్ బృందం, డాగ్ స్క్వార్డ్ పోలీసులు గణేష్ మండపాల దగ్గర, ప్రార్థన మందిరాల వద్ద, గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేసి పెద్ద చెరువు వద్ద, ప్రధాన చౌరస్తాలలో తనిఖీలు నిర్వహించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా లేదా రెండు మూడు రోజులు ఒకే చోట వాహ నాల నిలిపి ఉంచిన బ్యాగులు కనపడిన, ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించిన అలాంటి వారి సమాచారము సంబంధిత పోలీసులకు లేదా డయల్ 100కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయులు సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కులమతాలకతీతంగా శాంతి యుతంగా పండుగలు జరుపుకోని మతసామరస్యాన్ని చాటాలని కోరారు.

పాఠశాలల తనిఖీ..

నవ తెలంగాణ - క్రిష్టా

కృష్ణా మండలం గుడెబల్లూర్ గ్రామంలో అంగన్వాడీ సెంటర్ , ప్రభుత్వ పాఠశాలలను మండల ఎంపీడీవో జానయ్య గురువారం పరిశీలించారు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని అధ్యాపకులతో పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల విద్యా విధానం, మధ్యాహ్న భోజన పథకం రికార్డులతోపాటు మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూశారు. విద్యార్థులకు విద్యతో పాటు మానసికోల్లాసం కోసం క్రీడల్లో ఆసక్తి పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట పాఠశాల అధ్యాపకులు, కుకింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే

నవతెలంగాణ - క్రిష్టా



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని హిందూపూర్, కున్సీ గ్రామ రైతు వేదికలో మహాలక్ష్మి పథకం కింద ఎల్పీజీ సిలిండర్ ప్రొసిడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాం గ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా రైతు రుణమాఫీతో పాటు రూ.500 కే గ్యాస్ సిలిండర్ లను మహిళలకు అందజేస్తుందని చెప్పిన మాట ప్రకారమే అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ సబ్సిడీ డబ్బులు ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో కేవలం నాలుగు రోజులనే జమ చేస్తుందని అన్నారు, ఇంకా ఈ అందలేనివారు మండల అధికారులకు అన్ని పత్రాలు జత ఇస్తే వెంటనే ఈ పథకానికి ఆరు రోజులుగా గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజప్ప గౌడ, శ్రీనివాస్‌రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ పల్లె సురేష్, తహసీల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో జానయ్య, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడు రోజులుగా.. నిలిచిన 'మీ సేవ'లు

- ఇబ్బందుల్లో దరఖాస్తుదారులు
- సమస్య ఏంటో తెలియని వైనం

నవ తెలంగాణ - సర్వ

జిల్లా వ్యాప్తంగా మూడు రోజులుగా మీసేవ కేంద్రాల్లో సేవలు నిలిచిపోవడంతో ప్రజలు , విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ ంటున్న పరిస్థితి దాపురించింది. కుల ధ్రువపత్రం మొదలుకొని ప్రతి అవసరానికి దరఖాస్తు చేసుకోవాలంటే మీ సేవ కేంద్రానికి వెళ్లక తప్పదు. మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసిన తరువాతే సంబంధిత కార్యాలయాల నుంచి ధ్రువీకరణ పత్రాలు జారీ అవుతాయి. ఈ సర్టిఫికేట్లు కూడా మీ సేవ కార్యాలయాల నుంచే తీసుకోవాల్సి ఉంటుంది.ఈ ప్రక్రియ దాదాపు మూడు రోజులుగా నిలిచి పోయింది. దీంతో ధ్రువపత్రాల కోసం ప్రజలు మీ సేవల చు ట్టూ తిరుగుతున్నా.. మీ-సేవ కేంద్రాలు మూడు రోజు లుగా పని చేయడం లేదు. ఏ కారణంగా సేవలు నిలిచి పోయాయో సమాధానం దొరకని పరిస్థితి. దాదాపు 40 రకాల సేవలందిస్తున్న మీ సేవ కేంద్రాలు 3 రోజులుగా సేవలందించలేకపోతున్నాయి.కొన్ని కేంద్రాల నిర్వా హకులు మూసి వేసేశారు. ఓ వైపున కొన్ని స్కాలర్‌షిప్ దరఖాస్తులకు చివరి తేదీ ముగుస్తోందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూ సంబంధిత రికార్డులు, ఇతరాత్ర అవసరాల కోసం మీ సేవ కేంద్రాలకు వెళ్తున్న వారికి నిరాశే ఎదురవుతోంది. కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి ఇబ్బంది పడుతుండగా ఇప్పటికే దరఖాస్తు చేసు కున్న వారు రెవెన్యూ కార్యాలయాల నుంచి తీసుకోవాల్సిన ధ్రువపత్రాలు కూడా తీసుకునే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజు ఉదయం, సాయంత్రం మీ సేవల చుట్టూ తిరగడమే సరిపోతుందని, దయచేసి సర్వీసులు ఎప్పుడు మొదలవుతాయో చెప్పాలని దరఖాస్తుదారులు వేడుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా ఇదే సమస్య ఎదురుకావడంతో మీ సేవ కేంద్రాలు అన్ని కూడా సేవలందించలేకపోతున్నాయి.

సమస్య ఏంటో తెలియదంటున్న నిర్వాహకులు..

సర్వర్‌లో లోపాలు తలెత్తాయని, అప్‌డేట్ చేసే పనిలో యంత్రాంగం నిమగ్నం అయినట్లుగా అంచనా వేసుకోవడం తప్పా ఎవరూ సమాచారం ఇవ్వడంలేదని అంటున్నారు. అప్లికేషన్ డేటా ఎంటర్ చేసిన తర్వాత ఎర్రర్ వస్తోందని ఒక్కొక్క అప్లికేషన్ ఎన్నిసార్లు డేటా ఎంట్రీ చేయ మంటారని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి సర్వీసును మీసేవకు అనుసంధానించిన అధికారులు సమస్య ఏమిటో చెప్పకపోవడంతో దరఖాస్తుదారులతో చీవాట్లు పడాల్సి వస్తోందని నిర్వాహకులు చెబుతున్నారు. ఎప్పటిలోగా పునరుద్ధరిస్తారో తెలిస్తే మీసేవ కేంద్రాలు మూసేస్తామని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సర్వీసులను త్వరగా పునరుద్ధరించాలి..

'దరఖాస్తుదారులు రోజూ వచ్చి వెళుతున్నారు.కానీ మీ-సేవ సర్వీసులు పని చేయడం లేదు. కొంతమంది ధ్రువపత్రాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఏమైందని మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. కానీ మా దగ్గర సరైన జవాబు కూడా లేదు.



మీ-సేవకు అనుసంధానించిన అధికారులు సమస్య ఏమిటో చెప్పకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. తక్షణమే అధికారులు మీ సేవ కేంద్రాల సర్వీసుల త్వరగా పునరుద్ధరించాలి.

- కమ్రొద్దీన్, మీ సేవ నిర్వాహకులు, మద్దూరు మండలం.

మూడు రోజులనుంచి తిరుగుతున్నాం..

'గత మూడు రోజుల నుంచి మీ సేవ కేంద్రాల్లో ధ్రువ పత్రాల కోసం తిరుగుతున్నాం. ఎల్ఆర్ఎస్ గురించి ఈసీ కోసం రోజూ వస్తున్నా ఆన్‌లైన్ సర్వీసులు పని చేయడం లేదని చెబుతున్నారు. రాష్ట్ర స్థాయిలో ఈ సమస్యలు ఉండడంతో చాలామంది ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలి. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న మీసేవ కేంద్రాలు పని చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

-.జీ అంజప్ప, దరఖాస్తుదారు, సర్వ మండలం.

జిల్లా డీ ఎం వివరణ..

ఈ అంశంపై నారాయణపేట జిల్లా మేనేజర్ రాంమోహన్‌ను మాట్లాడుతూ స్టేట్ డాటా సర్వీస్ లో కీలక సమస్య ఉత్పన్నమైందని, సమస్య పరిస్కారం కోసం సాంకేతిక నిపుణులు కృషి చేస్తున్నారు. మూడు రోజులుగా మీసేవతో పాటు సర్వర్ పైన ఆధారపడ్డ ఇతర సర్వీసులు కూడా పౌరులకు అందడం లేదు.రెండ్రోజుల్లో సర్వీసులు పునరుద్ధరిస్తామని చెప్పారు.

నిఘా నీడలో గణేష్ శోభయాత్ర : ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట



సీసీ కెమెరాల నిఘా నీడలో గణేష్ శోభయాత్ర నిర్వహించడం జరుగుతుందని, గణేష్ నిమజ్జనానికి ప్రజలు సహకరించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ కోరారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ లోని సీసీ కెమెరాలను ఎస్పీ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 1524 గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటివరకు జిల్లా పరిధిలో 229 విగ్రహాలు నిమజ్జనం చేయడం జరిగిందని, పోలీసుల సూచనలకు అనుగుణంగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిల్లా కేంద్రంలోని గణేష్ మార్గ్ నుంచి కొండారెడ్డి పల్లి చెరువు వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2407 సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించాలని ఎక్కడైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో పూర్తయ్యేలా భద్రత పరమైన అన్నీ చర్యలను చేపట్టినట్లు తెలిపారు. జిల్లా పరిధిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గణేష్ మండపాలను జియో ట్యాగ్ మొత్తం కంప్లీట్ చేయాలని, జియో ట్యాగ్ చేయడం వల్ల ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే తెలుసుకొని అక్కడికి చేరుకోవడానికి అవకాశం ఉంటుందని,పోలీసులు నిరంతరం తనిఖీలు చేస్తున్నారా లేదా అని పర్యవేక్షించడానికి వీలుం టుందని తెలిపారు. గణేష్ నవరాత్రి శోభాయాత్రల సందర్భంగా యువకులు నిమజ్జనం సమయంలో సంయమనం పాటించాలని ఊర్లలోని పెద్దలు పిల్లలకు తెలియజేసి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. గణేష్ నిమజ్జనం పూర్తయ్యేవరకు జిల్లాపరిధిలో మొత్తం బెల్ట్ షాపులపై దాడులు నిర్వహి ంచాలని పోలీసు అధికారులకు తెలిపారు. చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవి ంచాలని, చట్టానికి లోబడి నడుచు కోవాలన్నారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తి ంచిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. వినాయక నిమజ్జనాన్ని శాంతి యుతంగా, సామరస్యంగా జరుపు కోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సీఐరామ్ లాల్, ఆర్ఐ నర సింహ,ఐటీ కోర్‌శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పెంచాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు (విద్యార్థుల సంఖ్య) పెంచాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం ఆమె మక్తల్ క్రీడా మైదానంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పరిశీలించారు. మక్తల్‌లో ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభమైన డిగ్రీ కళాశాల లో ఏ ఏ గ్రూప్ లు కొనసాగుతున్నాయి?. అయా గ్రూప్ లలో ఎంత మంది అడ్మిషన్ అయ్యారని కళాశాల ఉపన్యాసకులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతానికి కళాశాలలో బీ. ఏ. బీ.ఎస్సీ, బీజెడ్‌సీ, బీ కాం గ్రూపులలో ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ కలిపి మొత్తం 80 మంది విద్యార్థులు ఉన్నారని ఉపన్యాసకులు కలెక్టర్‌కి వివరించారు. వారం, పది రోజులలో మరిన్ని అడ్మిషన్లు పెరగాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కళాశాల అదనపు తరగతి గదులు, ల్యాబ్ లను ఏర్పాటు చేసేందుకు అదే మైదానంలో ఉన్న ఈవిఎం గోదాం ను కలెక్టర్ పరిశీలించారు. అయితే గోదాంలో ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం అవసరమని కళాశాల ఉపన్యాసకులు కలెక్టర్‌ను కోరగా, స్పందించిన ఆమె వాటికి ప్రతిపాదన తయారుచేసి తనకు పంపించాలని ఆదేశించారు.

16న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా : ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ - నారాయణపేట



ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఈ నెల 16న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ పేర్కొన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ భవన్‌లో తెలంగాణ ప్రగతిశీల భవన తదితర నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్‌టీయూ) జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ భవన, తదితర నిర్మాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద, సహజ మరణం, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి ప్రభుత్వం తన బాధ్యతను తప్పించుకోవాలని అలోచను ఉపసంహరించుకోవాలన్నారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీ నియమించి నిధులను దారి మళ్లించకుండా కార్మిక సంక్షేమ కోసమే ఖర్చు చేయాలని ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకుండా ప్రభుత్వమే కార్మికులకు సంక్షేమ పథకాలు వేల్ఫేర్ బోర్డు ద్వారా అందించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ఇందిరామరాజ్యం తీసుకొస్తాం, పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తాం అని చెప్పి అధికారం వచ్చి బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేదలైన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీకి అప్పజెప్పడం చాలా దుర్మార్గమైన చర్య అని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమం కోసం ఆలోచించి భవననిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే ఆలోచన ఉపసంహరించుకోవాలన్నారు. ఖాళీగా ఉన్న ఏఎల్ ఓ, ఏసీఎల్, డీసీఎల్ జూనియర్ సీనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. తదితర డిమాండ్స్ తో సెప్టెంబరు 16 న నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ధర్నను జయప్రదం చేయాలని కోరారు. సెప్టెంబర్ 23న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాదులో జరుగు మహా ధర్నా ను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. తమ పోరాటాల ద్వారా సాధించుకున్న సంక్షేమ బోర్డుని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత కార్మికుల పట్ల ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ రంగ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బీ. నరసింహ , జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి ఏ. నరసింహ, నాయకులు చెన్నప్ప, డీ. నరసింహ, కనుక రాయుడు, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

శక్తిపీఠం ఆధ్వర్యంలో నిత్యాన్నదానం



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రతిరోజు శక్తిపీఠం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది. శక్తి పీఠం మహాగణపతి బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతిరోజు స్వామివారికి అర్చన, అభిషేకం ,హోమాది కార్యక్రమా లతోపాటు ప్రతిరోజు మధ్యాహ్నం, రాత్రి రెండు పూటలలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు సాయంత్రం వివిధ ప్రదేశాల నుంచి వచ్చిన ప్రవచన కర్తలతో జ్ఞానయజ్ఞంలో భాగంగా ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నవి. శక్తిపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నపూర్ణేశ్వరి నిత్యాన్నదాన సత్రం పూజ్య శ్రీస్వామి శాంతానంద పురోహిత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శక్తిపీఠంలో ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమంలో భాగంగా వందల మంది నిరుపేదలు తమ ఆకలిని తీర్చుకుంటున్నారు. శక్తిపీఠం ఆధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమం తో పాటుగా శక్తి పీఠం ఆధ్వర్యములో నిర్వహింపబడుతున్న శక్తి పీఠం సురభి గోశాలలో 50 గోమాతలకు పైగా ఉన్నాయి. నిరంతర గోసేవ కొనసాగుతూన్నది. శక్తిపీఠం - అన్నపూర్ణేశ్వరి నిత్యాన్నదాన సత్రంలో అన్నదాన కార్యక్రమం నాడు పది మందితో ప్రారం భమై నేడు వందల మంది ఆకలి తీరుస్తుంది.

ఘనంగా జాతీయ హిందీ దివాస్



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూర్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ హిందీ దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు క్విజ్, ఉపన్యాసం, కవితా పఠనం పోటీలను నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం పాఠశాల ఇంచార్జి మురళీధర్ మాట్లాడుతూ హిందీ భాష మన జాతీయభాష అని హిందీ భాషను అందరూ నేర్చుకోవాలని, హిందీ భాష గొప్పతనాన్ని అవసరాన్ని గుర్తించాలని అన్నారు. హిందీ భాషాభివృద్ధికి కృషి చేస్తున్న హిందీ ఉపాధ్యాయుడు నాగేందర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పై ఫిర్యాదు

నవ తెలంగాణ - ఊట్కూర్



నారాయణపేట జిల్లా కేంద్రంలో డాక్టర్ రాంబాబు ముస్లింలు పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల ఉట్కూర్ ముస్లిం కమిటీకి చెందిన వారు శుక్రవారం ఉట్కూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ సభ్యులు ఖాజీ అబ్దుల్ కలీక్ నాసిర్ ఖాన్ మక్బూల్ అహ్మద్ హిమా దుల్ రహిమాన్ అబ్దుల్ రహీం మహమ్మద్ ఇస్మాయిల్ ఖాజా హుస్సేన్ ఆరిఫ్ అబ్దుల్ ఖాదర్ మహమ్మద్ పాషా అబ్దుల్ రహిమాన్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలకు గురుకులం విద్యార్థులు



ధన్వాడ : ఈ నెల 14 నుంచి 16 వరకు నిర్మల్‌జిల్లాలో జరిగే జూనియర్స్ రాష్ట్రస్థాయి బేస్బాల్ బాలబాలికల పోటీలలో ఉమ్మడి మహ బూబ్నగర్ జిల్లా జట్టు తరపున పాల్గొనుటకు స్థానిక కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 1) అభిలాష్ 2)అరవిందు ఎంపిక య్యారని ఫిజికల్ డైరెక్టర్ రామ్మోహన్ గౌడ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను గురుకులం ప్రిన్సి పాల్ రాజారాం, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు , సాంబ నాయక్ ,పీఈటీసుగుణాకర్ తదితరులు అభినందించారు.

ఓటర్ జాబితా అభ్యంతరాలు ఉంటే తెలపండి

నవ తెలంగాణ- ఊట్కూర్

ఓటర్ లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకుని రావాలని మండల ప్రజలకు ఓటర్లకు ఎంపీడీవో ధనంజయ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు.. కలెక్టర్ సూచనల మేరకు.. గ్రామస్థాయిలో ఓటర్ల జాబితాను వార్డుల వారీగా విభజించి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రచురించినట్లు పేర్కొన్నారు. ఓటరు జాబితాలు పరిశీలించుకొని 21వ తారీకు వరకు వీటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకుని ఓటర్లకు సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
శనివారం | సెప్టెంబర్ 14, 2024 | www.navatelangana.com

17న ప్రజాపాలన దినోత్సవం : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించేదుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వేడుకలు నిర్వహనకనుగునంగా వేదిక, సిట్టింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని వేడుక స్థలి వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. త్రాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రొటోకాల్‌ను అనుసరిస్తూ అతి థులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు, ఆర్డీఓ రామచందర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గోదాం ప్రారంభం



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని అల్వాపాడు గ్రామం నూతన వీరన్నస్వామి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ గోదాంను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్‌ను మొదటి కస్టమర్‌గా ఎమ్మెల్యే చేతులు మీదుగా గ్యాస్ సిలిండర్ అందజేశారు. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ యాజమని ఎమ్మెల్యేను శాలువా, పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, జీ. వేణుగోపాలు, మాజీ జెడ్పీటీసీలు రాజశేఖర్, పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ ఆల యం కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు చక్రధర్ రావు, శ్రీనివాస్‌రెడ్డి, నల్లా రెడ్డి , డీ.ఆర్ విజయ్, వీరన్నగౌడ్, రఘు వర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, నవీన్ రెడ్డి మహబూబ్, ఆంజనేయులు చంద్రశేఖర్, తిక్కన, పురుషోత్తం రెడ్డి, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గంగమ్మకు శాంతిపూజ



నవతెలంగాణ - గట్టు

గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు గ్రామంలోకి నీరు రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురై తలో దిక్కుగా వారి బంధువుల ఊర్ల దగ్గర ఆర్‌ఆర్ సెంటర్‌కు చేరుకున్నారు. బిక్కుబిక్కుమంటూ భయం గుప్పెట్లో అక్కడక్కడున్న గ్రామస్తులు గంగమ్మ ఉగ్రరూపానికి గ్రామస్తులు పురోహితులతో శాస్త్రోక్తంగా గంగాదేవిని శాంతించమని గ్రామానికి గంగ ఉగ్ర రూపం దాల్చకుండగా సురక్షితంగా సుభిక్షంగా ఉండే విధంగా భవిష్యత్‌లో గంగతో తమకు ఆస్తి,ప్రాణ నష్టం జరగకుండా గంగా అనుగ్రహం కావాలని గంగాదేవికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గంగామ్మ శాంతించి గ్రామ ప్రజలందరూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని చిన్నోని పల్లె గ్రామస్తులు వేడుకున్నారు. గ్రామంలో ఎవ్వరికీ ఎలాంటి చెడు జరగ కుండా, దోషాలు లేకుండా దోష నివారణార్థం గంగాదేవికి పూజలు నిర్వహించి గంగకు హారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, గ్రామ పెద్దలు, లక్ష్మం హనుమంత్ రెడ్డి, యూ. శ్రీనివాసులు , వెంకన్నగౌడ్ ,శివన్న గౌడ్ ,తిమ్మారెడ్డి , వెంకటరామిరెడ్డి , బసిరెడ్డి , రామచంద్ర గౌడ్ , బసన్‌గౌడు,డీ బజిరి, వాగుబాయి వీరన్న ,కురువ వీరన్న ,కే.నర్సిములు ,బీ. రాఘవేంద్ర , స్వాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడిని..
హౌస్ అరెస్టు చేసిన పోలీసులు



నవతెలంగాణ - గట్టు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడికి ప్రతిఘటనగా మాజీ మంత్రి హరీశ్ రావు పిలుపు మేరకు.. గురువారం అర్ధరాత్రి 12:00 గంటల సమ యంలో బీఆర్ఎస్ జిల్లా నాయ కులు బాసు హనుమంతు నాయుడును పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న తప్పులను హామీల అమలు విషయంలో హరీష్‌రావు, పార్టీ నాయకులు నిలదీస్తే ఏం చేయాలో అర్థంకాని ప్రభుత్వం ప్రజల మధ్యలో ఓ సంవత్సరం కూడా పూర్తి చేసుకోక ముందే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్న విషయం తెలుసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులు అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుత పోరాటాలు చేస్తామని, ప్రజలకు వాస్తవ పరిస్థితులు అర్థమయ్యాయని అన్నారు. ప్రజా పాలన అంటే నిర్బంధాలా అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ పార్టీని బొంద పెడతాం..

పాలన చేతకాక పోలీసులతో ప్రశ్నించే నాయుకులపై కేసులు పెట్టిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీని బొంద పెడతామని ఉమ్మడి పాలమూరు జిల్లా బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పెంచికలపాడు అంగడి బసవరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దాడులను ఆపాల్సిన పోలీసులు దాడికి వచ్చిన గుండాలకు మద్దతుగా ప్రేక్షక పాత్ర వహించడం సరికాదని అన్నారు.

మార్కెట్ యార్డ్ చైర్మన్‌కు సన్మానం



నవతెలంగాణ - మల్దకల్

అల్లంపూర్ మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్ దొడ్డెప్పను మండలంలోని నాగర్ దొడ్డి గ్రామానికి చెందిన గద్వాల్ మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ సవరన్న పూల బొకే అందించి శాలువాతో సన్మానించారు. అలంపూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌లను మాజీ డైరెక్టర్ సవరన్న మర్యాదపూర్వకంగా కలిశారు.

భౌతికకాయానికి నివాళి..

నవతెలంగాణ - ధరూర్ /గట్టు

జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గం, కేటీదొడ్డి మండల కేంద్రానికి చెందిన చాకలి వినోద్ ఉరేసుకొని మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహానికి వెళ్లి, ఆయన భౌతిక కాయానికి పూలమాలు వేసి,నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు నాయుడు,%ూ%. రాము, మాజీ ఎంపీటీసీ నరసింహులు,వెంకటేష్,రాజు,రాము,ఉస్మాన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ అమ్మవారి ఆశిస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రికి దేవాలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అనంతరం జోగులాంబ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు అమ్మవారి ప్రసాదం శేష వస్త్రం బహుకరించి ఆశీస్సులు అందజేశారు. అంతకుముందు మంత్రి హరిత హెూటల్లో పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బీ.ఎం. సంతోష్ , ఎస్పీ తోట శ్రీనివాస రావు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, ఆర్డీఓ రామచందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజును చేయడమే ప్రభుత్వ ధ్యేయం

- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం అలంపూర్ వ్యవసాయ మార్కెట్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలంపూర్ మార్కెట్ యార్డ్ ఆవర ణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లా డుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ఏర్పాటు చేయడమే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆశయం అని అన్నారు. వ్యవసాయపరంగా, విద్యాపరంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నట్లు తెలిపారు. తాను గతంలో నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులపై అవగాహన ఉందని అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సస్యశ్యామలం అయితే తెలంగాణ యావత్తు సస్యశ్యామలం అవుతుందని అన్నారు. కృష్ణ , తుంగభద్ర నదుల మధ్య ఉన్న నడిగడ్డ ప్రాంతాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేయ డానికి కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ఇప్పటి వరకు రైతుల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఇంకా రెండు లక్షల పైన ఉన్న రైతులకు సాంకేతికంగా పొరపాటు జరిగిన రైతులకు రేషన్ కార్డు లేని రైతులకు ఈ నెలాఖరులోపు రుణమాఫీ చేస్తామని తెలి పారు. రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులలో ఇప్పటి వరకు రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేయడానికి రూ. 31 వేల కోట్లు వెచ్చించామని పేర్కొన్నారు. రైతన్నను, నేతన్నను రెండు కళ్లుగా చూసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేనేత కార్మికులకు రూ.30 కోట్లు మాఫీ చేసిందన్నారు. ఈ సారి పంటవేసిన రైతులకే రైతు భరోసా అందిస్తామని అన్నారు. అకాల వర్షాల వల్ల ఖమ్మం జిల్లాలో అనేక మంది రైతులు నష్టపోయారని, రాష్ట్రంలో రైతులు నష్టపోయిన సమగ్ర నివేదిక తెప్పించి న్యాయం చేస్తామని అన్నారు. రైతు లకు పంట బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి ఆదుకుం టుందని వెల్లడించారు. దేశవ్యాప్తంగా గద్వాల సీడ్ ప్రత్తి విత్తనాలకు డిమాండ్ ఉన్నందున ముఖ్యమంత్రితో చర్చించి ఆర్గనైజర్లతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు.తుమ్మిళ్ళ ఎత్తిపోతల పథకంలో భాగంగా మల్లమ్మ కుంట రిజర్వాయర్ను త్వరగా నిర్మించేందుకు ముఖ్య మంత్రితో చర్చించి పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చా రు. అయిజ వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసి తులకు న్యాయం చేసే విధంగా ముఖ్య మంత్రితో మాట్లాడి పరి హారం ఉద్యోగం అందేలా చూస్తా మన్నారు. బీచుపల్లి ఆయిల్ మిల్లు ఉత్పాదకకు మిషనరీలు ఇతర ఏర్పాట్లు చేయించి వచ్చే సంవత్సరం వరకు ప్రారంభించి ఇక్కడ నిరుద్యోగాన్ని రూపుమాపుతామని అన్నారు.ఆయిల్ ఫామ్ తోటలు పెంచడం వల్ల ప్రతి రైతుకు ఎకరాకు రూ. 1.50 లక్షల ఆదాయం లభిస్తుందని అ న్నారు. రైతులు విరివిగా ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి లబ్ధి పొందాలన్నారు. మారుతున్న కాలాన్ని బట్టి రైతు లు నూతన సాంకేతిక పద్ధతులను అవలంబించి అధిక లా భాలు పొందాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పాలమూరు జిల్లా వాసుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పథంలో నడిపిస్తారని తెలిపారు. ప్రజలకు అన్ని విధాల ఆదుకునేందుకు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి ఇప్పటికే కొన్ని పథకాలు అమలు చేశామని అన్నారు. అలంపూర్, అయిజ వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బీ.ఎం. సం తోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ గౌడ్, డైరెక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు ఆర్డిఓరామచందర్, మార్కెటింగ్ ప్రాం తీయ ఉప సంచాలకులు ప్రసాదరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి మృతి దేశానికి తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వీవీ నరసింహ



నవతెలంగాణ - గట్టు

సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు అని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు వీవీ నరసింహ అన్నారు. శుక్రవారం సీపీఐ(ఎం) గట్టు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు మా ట్లాడుతూ ఏచూరి మరణం దేశానికి తీరని లోటు అని, ప్రపంచ దేశాలలో గుర్తింపు పొందిన కమ్యూనిస్టు దిగ్గజం భారతదేశ రాజకీయాల్లో తిరుగులేని నాయకుడు ఏచూరి ఇక లేరన్న వార్తను జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా న్యూమోనియా వ్యాధితో పో రాడి గురువారం ఏఐఎంఎస్ న్యూఢిల్లీ ఆస్పత్రిలో మధ్యాహ్నం తుది శ్వాస విడిచారని పేర్కొ న్నారు. ఆయన కుటుంబ సభ్యులు ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్ న్యూఢిల్లీ ఆస్పత్రి వైద్య విద్యా , విజ్ఞాన పరీక్షల కోసం ఏచూరి భౌతికకాయాన్ని అప్పగిం చటం ఆద ర్శం అని అన్నారు. ఈ విధంగా ఏచూరిని ఆకాశమంత ఎత్తులో ఉంచారని, ఏ మత ఆచా రాలకు సంబంధం లేకుండా చావును సైతం సమా జ పరం చేయటం అంటే ఇదే దేహం కూడా దేశం కోసమే.. వైద్య పరీక్షల కోసం పార్థీవ దేహాన్ని వైద్య కళాశాలకు అందించడం సమాజానికి ఉపయో గపడు తుందన్నారు. సీతారాం ఏచూరి శరీరదానం ఇతరులకు ఎంతో స్ఫూర్తి నిస్తుందన్నారు. ఢిల్లీ జే ఎన్ యూ లో విద్యార్థి నేతగా ఎదిగిన ఆయన ఎమర్జెన్సీ సమయంలో ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీనే ప్రత్యక్షంగా ఎదుర్కొన్నారని తెలిపారు. ఆ సమయంలో ఆయన జైలు జీవితం గడిపారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాజకీయాల్లో స్ఫూర్తి ప్రదాతగా చావును కూడా సమాజ పరం చేసిన ధన్య జీవి ఏచూరి అని, శరీర దానం ఇతరులకు ఎం తో స్ఫూర్తిని స్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.నర్మద మండల కన్వీనర్ ఆంజనేయులు , సీపీఐ (ఎం) నారాయణ, భద్రి, రెడ్డ ప్ప, రవి, కేవీపీఎస్ మండల అధ్యక్షుడు కర్రెప్ప , కార్మిక నాయకులు చంద్రు, నరసింహులు, వెంక టేష్, సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి ఆశయాలు కొనసాగించాలి..



నవ తెలంగాణ - అలంపూర్

సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు కొనసాగించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జీ. రాజు, రేపల్లె దేవదాసు పిలుపునిచ్చారు. శుక్రవారం అల్లంపూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీపీఐ (ఎం) పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి పార్టీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఏచూరి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సీతారాం ఏచూరి 1952 ఆగస్టు 12న ఆంధ్ర ప్రదేశ్ లోని కాకినాడలో జన్మించారని, 1974లో ఎస్ఎఫ్ఐ సంఘంలో చేరి చురుకైన పాత్ర పోషిం చారని, విద్యార్థి దశలోని జేఎన్టీయూ అధ్యక్షుడిగా ఎన్నికై ఉద్యమాలు చేశారని, అన్నారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఆనాడే అందరిని సంఘటితం చేసిన మహెూన్నత వ్యక్తి అని ఇండియా బ్లాక్ ను కూడా కట్టడంలో సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారని ఆయన మరణం లెఫ్ట ఉద్యమాలకు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. దేశం అత్యున్నతమైన మేధావిని, పోరాట యోధుడిని కమ్యూనిస్టును కోల్పోయిందని, తెలుగు రాష్ట్రాల ప్రయోజనాల కోసం సీతారాం ఏచూరి ముఖ్యమైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఏచూరి ఆశయాలకు అంకితమై ముందుకు పోవడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. 1975లో సీపీఐ (ఎం) పార్టీలో సభ్యత్వం తీసు కొని 1985లో కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికై 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యునిగా కొనసా గారని, 2015, 2018, 2022 మహా సభలలో పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శిగా ఎన్నికై అంచెలంచెలుగా ఎదిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నరసింహ, నాయకులు నాగరాజు, అయ్యప్ప, ఆశన్న, మద్దిలేటి పాల్గొన్నారు.

దాడీ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష : ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

దాడీ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష విధించినట్లు ఎస్పీ తెలిపారు. పరమండ్ల నాగరాజు తండ్రి పెద్ద సవారన్న, వయసు -48 సవత్సరాలు , గ్రామం మర్లపల్లి, గద్వాల మండలంకు చెందిన అతను తేది 24.04.2021న పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తను పశువుల దొడ్డిలో ఉండగా తమ దాయాదులైన గోపాల్, వెంకట్రాములు తన పశువుల దొడ్డిలోకి అక్ర మంగా ప్రవేశించి తమ పొలంకు నీరు పెడుతుండగా కొన్ని నీళ్లు మా పొలివారు అయిన పై వారి పొలంలోకి పొయ్యవని బూతులు తిడుతూ గోపాల్‌రాయి తో ఎడమ కాలుపై కొట్టగా రక్త గాయమైందని, మమ్ములను ఇద్ద రినీ చంపితే అడ్డూ ఉండదని, ఎప్పటి కైన చంపుతామని అంటూ మరలా వెంకట్రాములు కర్ర తో విసరగా తపించుకున్నానని ఆ సమయంలో గ్రామ స్తులు వచ్చి విడిపించగా పై ఇద్దరు చంపుతామని బెదిరిస్తూ వెళ్లారని దర ఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్.హెచ్.ఒ/ ఇన్వెస్టిగేషన్ అధికారి శ్రీకాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తును పూర్తి చేసి జిల్లా అదనపు ఎస్పీ గుణశేఖర్ సూచ నలతో, డీఎస్పీ సత్యనారాయణ పర్యవేక్షణలో గద్వాల్ ఇంచార్జి సీఐ సాక్షు లను పకడ్బందీగా బ్రీఫింగ్ చేసి తగిన చర్యలు తీసుకొని నేరస్తులను కోర్టులో ప్రవేశపెట్టగా పూర్వపరాలను విన్న గౌంవ ఫస్ట్‌క్లాస్ అదనపు ఎంఎఫ్‌జీ మేజిస్ట్రేట్ డీ.ఉదయ్ నాయక్ నిందితులలో ఏ-1కు 3 సంవత్సరాల జైలు శిక్ష, ఏ-2కు ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు.

నిందితుల వివరాలు..

ఏ-1 హరిజన గోపాల్ తండ్రి చిన్న సవారన్న, వయసు - 34 సం "లు,ఏ-2 వెంకట్రాములు తండ్రి చిన్న సవారన్న, వయసు -48 సం"లు, గ్రామం మర్ల పల్లి, గద్వాల్ మండలం. నిందితులకు శిక్షపడేలా కృషి చేసిన అధికారులు అప్పటి ఎస్.హెచ్.ఒ/ ఇన్వెస్టిగేషన్ అధికారిశ్రీకాంత్ రెడ్డి, ప్రస్తుత ఎస్సై శ్రీకాంత్, ఇంచార్జి సీఐ నాగేశ్వర రెడ్డి, ఏ పీపీ కుమారీ రెచల్ సంజనా జాషువా, కోర్టు డ్యూటీ అధికరిగడ్డం రవిలను ఎస్పీ అభినందించారు.

పత్తి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ. గోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు



నవతెలంగాణ - ధరూర్

వర్షాల కారణంగా నష్టపోయిన పత్తి పంటకు పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ. గోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు కోరారు. శుక్రవారం గద్వాల జిల్లా దరూర్ మండలం బూరెడ్డి పల్లె గ్రామంలో పట్టిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాలకు సీడ్ పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. గత 15 సంవత్సరాల నుంచి జోగులాంబ గద్వాల జిల్లా రైతులు సీడ్ పత్తి పంట వలన నష్టపోతూనే ఉన్నారన్నారు. ఈ సారీ పెట్టిన పెట్టుబడి కూడా రాక వాటి ఖర్చులు అప్పులుగా ఆర్గనైజర్ల దగ్గర అప్పులుగా మిగిలిపోతున్నాయని వాపోయారు. కంపెనీలైన, ఆర్గనైజర్లైన ఇన్సూరెన్స్ పంటకు కట్టి ఉంటారు కానీ ఏ ఒక్క రైతుకు పంట నష్టం వస్తే నష్టపరిహారం కింద ఇవ్వాల్సిన పరిహారాన్ని కంపెనీలు ఆర్గనైజర్లు పంటల బీమా ఇవ్వటం లేద న్నారు. ఇప్పటికైనా కంపెనీలు, ఆర్గనైజర్లు ఇన్సూరెన్స్ వర్తించేలా నష్టపరిహారము రూ.30వేల నష్టం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి గోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, రాజన్న రైతులు వెంకట్రాములు, పాండు, ఖాజా, రైతులు పాల్గొన్నారు

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి హృదయరాజ్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి హృదయరాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వీరన్న ఆధ్వర్యంలో విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో వసతులు, సౌకర్యాలు వినియోగించుకొని విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నారు.సెకండియర్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ఫస్ట్ ఇయర్ విద్యార్థులు మంచి మారులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్‌లను సాధించాలని సూచించారు. సమయపాలన, కార్యదక్షత వంటి మంచి లక్షణాలు అలవర్చుకొని పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రిన్సిపాల్ వీరన్న మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ముందుకు వెళితే అనుకున్నది సాధించవచ్చు అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులకు, కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో బాలికల కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

- జిల్లా సంక్షేమ అధికారిణి సుధారాణి



నవతెలంగాణ - గట్టు

గర్భిణులు తప్పక పౌష్టికాహారం తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిణి సుధారాణి సూచి ంచారు. మహిళా భివృద్ధి శిశు సక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారిణి పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. రక్తహీనత రా కుండా పండ్లు కూరగాయలు ఆకుకూరలతో పాటు ఐరన్ పుష్కలంగా ఉన్న పదార్థాలు, ఐరన్ ఫోలిక్ మాత్రలు వాడాలని అన్నారు. గర్భిణులు, బాలింతలు ఆకుకూరలతో పాటు పాలు, గుడ్డు ,రోజు ఒక్క పూట భోజనం అంగన్వాడీ సెంటర్‌కు వచ్చి భోజనం చేయాలని అ న్నారు. కిషోర్ బాలికలు రక్త పరీక్షలు నిర్వహించి అనీమియా నివారణ చర్య లపై అవగాహన కల్పించారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహి ంచారు. ఈ కార్యక్ర మంలో మండల స్పెషల్ ఆఫీసర్ ప్రియాంక చెన్నయ్య సీడీపీఓ నాగరాణి, డాక్టర్ రమేష్, సూపర్‌వైజర్ వాసంతి, ఏఎన్‌ఎంలు తా ౦వారా,పార్వతి,అంగన్వాడీ టీచర్లు వెంకట్రావమ్మ, సుజాత, రాజేశ్వరి, ఉమామహేశ్వరి,ఆశాకార్యకర్తలు,గర్భిణులు, కిషోర్ బాలికలు , చిన్నారులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శిగా యోగేందర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శిగా ధరూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎంగా పనిచేస్తున్న కేఎస్ యోగేందర్‌ను నియమించినట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు గార్ల పాటి ఉమాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారా యణ ఉత్తర్వులు జారీ చేశారు. కేఎస్ యోగెందర్ నియా మకం పట్ల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు తిమ్మప్ప, ప్రధాన కార్యదర్శి సాతర్ల రఘు, గౌరవ అధ్యక్షుడు భరత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యోగేందర్ మాట్లాడుతూ ఉపా ధ్యాయుల సమస్యల పరిష్కారం తెలంగాణ పీఆర్టీయూతోనే సాధ్యమన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని మద్దెలబండ గ్రామ సమీపంలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెంది నట్లు స్థానికులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి .. మద్దెలబండ గ్రామా నికి చెందిన బోయ నర్సిములు(40) కరెంటు మోటార్ వేయ దానికి పోయి షాక్ కొట్టి చనిపో యినట్లు చెబుతూ.. షాక్ కొట్టిన మ రణం కాదని కేవలం కావాలనే చేశారన్నట్లుతండ్రి నర్సిములు తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు.. శవాన్ని పంచనామాకు పంపించినట్లు సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.